ANNIVERSARY CELEBRATIONS
7th
ANNIVERSARY

విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 332 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ బుధవారం 31 జూలై 2024 పేజీలు : 12 వెల : 2/-

రిపోర్టర్స్ కావలెను విశ్వంవాయిస్

అవినీతి అక్రమాలను ప్రశ్నిద్దాం అన్యాయాలపై పోరాడుదాం
అవినీతిపై అక్షర సమరం అనే నినాదంతో విశ్వం వాయిస్ పత్రిక రంగంలో యువతను ఆకర్షించే విధంగా కొత్త హంగులతో సరికొత్త ఆలోచనలతో అనుక్షణం ప్రజల కోసం ప్రజా సమస్యలపై పోరాడుతున్న పత్రిక 'విశ్వం వాయిస్ తెలుగు దినపత్రిక' నందు పనిచేయుటకు యంగ్ డైనమిక్ యువతి, యువకులు విలేకరులుగా పనిచేయుటకు కావలెను.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గత ఏడు సంవత్సరాల నుండి 8 కలర్ పేజీలతో మరి ఒక్క ముందుకు అడుగు వేసి 12 పేజీలతో సరికొత్త డిజైన్ రూపంలో విశ్వం వాయిస్ తెలుగు దినపత్రిక మీ ముందుకు వచ్చింది

- ఇది వరకే ఇతర మీడియా లో చేసిన వారికి ప్రాధాన్యత
- వత్తిడి, టార్గెట్ లు ఏమి వుండవు
- ప్రెస్ గుర్తింపు కార్డు ఇవ్వబడును
- కంపెనీ షరతులు వర్తిస్తాయి

మరిన్ని వివరాలకు : కె సునీల్ జాన్ కుమార్, 9246033999, 7579339999..

9246033999,7579339999 CALL NOW

లవ్ జిహాద్‌పై యోగి సర్కారు
ఉక్కుపాదం
కీలక బిల్లుకు యూపీ అసెంబ్లీ ఆమోదం

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర అసెంబ్లీ యాంటీ లవ్ జిహాద్, బల వంతపు, మోసపూరిత మత మార్పిడుల వ్యతిరేక బిల్లుకు ఆమోదం తెలిపింది. యూపీ మంత్రి **మిగతా 2లో..**

జగన్ మూలాలపై
లోకేష్ గురి

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఏపీ ప్రభుత్వం వరుసగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ మూలాలను పూర్తిగా చెరిపివేసేలా కొత్త అడుగులు వేస్తోంది. విద్యా రంగంలో అమలు చేసిన పథకాలు..తీసుకున్న నిర్ణయాలను జగన్ తన మార్క్ పాలనగా ప్రచారం **మిగతా 2లో..**

ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై
ఆర్డినెన్స్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై ఆర్డినెన్స్ జారీ చేసింది. మంత్రుల నుంచి ఆన్‌లైన్‌లో ఆర్డినెన్స్‌కు ఆమోదం తీసుకుంది. ఆ తర్వాత గవర్నర్ ఆమోదం కోసం ఆర్డినెన్స్‌ను పంపింది. కాగా, గత ప్రభుత్వం పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పరిమితి బుధవారంతో ముగియనుంది. సబ్ కలెక్టర్ ఆఫీసు ఎఫెక్ట్, ఆ ముగ్గురు ఔట్, క్యూలో బాధితులు, ఏం చేశారు తెలుసా ? ఈ నేపథ్యంలో నాలుగు నెలల కాలానికి టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్స్‌కు ప్రభుత్వం ఆమోదం తీసుకుంది. సుమారు రూ. 1.30 లక్షల కోట్లతో ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్స్ జారీ చేసింది. 40 విభాగాలకు చెందిన డిమాండ్లు, గ్రాంట్లకు ఆమోదం లభించేలా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ రూపొందించింది. అన్నా క్యాంటీన్ల నిర్మాణం, రహదారుల మరమ్మతులు సహా కొన్ని అత్యవసర విభాగాలకు బడ్జెట్ కేటాయింపులు చేసింది. రోడ్ల మరమ్మతులకు రూ. 1100 కోట్ల మేర ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు.

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఆగస్టు 15 నుంచి అన్నా క్యాంటీన్లను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. మరికొన్ని కీలకమైన కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ కు నిధులు కేటాయించినట్లు తెలిసింది. కాగా, ఏపీ చరిత్రలోనే ఒకే ఏడాదిలో రెండు సార్లు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెట్టడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఆర్థిక పరిస్థితిపై స్పష్టత వచ్చేందుకు మరో రెండు నెలల సమయం పడుతుందని ప్రభుత్వం భావించి ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అయితే, 2024 సెప్టెంబర్ నెలలో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఇది ఇలావుండగా, దళితులకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సాంఘిక సంక్షేమ శాఖను ఆదేశించారు. సచివాలయంలో ఆ శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, **మిగతా 2లో..**



జగన్ ప్రభుత్వంలో నకిలీ హెూలో గ్రామ్‌తో
లిక్కర్ వ్యాపారం ?

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వం మద్యం విక్రయాల్లో భారీ గోల్ మాల్ కు పాల్పడిందని, కొందరు వైసీపీ నాయకులు వేల కోట్ల రూపాయలు మింగేశారని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తున్నది. ఇప్పుడు మద్యం విక్రయాలకు సంబంధించి మరో స్కామ్ బయటకు వచ్చింది. ప్రభుత్వ షాపుల్లో మద్యం విక్రయాలకు ఉపయోగించే **మిగతా 2లో..**

జనసేనలోకి వైసీపీ నేతల
జంప్ జిలానీ!

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఇటీవల ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో జనసేన పార్టీ 100 శాతం విజయాలను సొంతం చేసుకుని రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆ పార్టీ చేపట్టిన క్రియాశీలక సభ్యత్వానికి మంచి ఆదరణ లభించింది. ఏకంగా పది లక్షల మంది రూ.500 చొప్పున చెల్లించి క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకున్నారు. దీంతో క్రియాశీలక కార్యకర్తల సభ్యత్వ నమోదుకు గడువు మరింత పొడిగించారు. దీంతో మరింత మంది క్రియాశీలక సభ్యులుగా చేరడం ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు **మిగతా 2లో..**

ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి 4

అమరావతికి ఇచ్చేది అప్పు !
బీజేపీ రాజ్యసభ మాజీ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు స్పష్టత

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి ఇస్తోంది అప్పు అని బీజేపీ సీనియర్ నేత రాజ్యసభ మాజీ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు పూర్తి స్పష్టత ఇచ్చారు. ఏపీకి తాజా బడ్జెట్ లో పదిహేను వేల కోట్ల రూపాయలు కేంద్రం ఈ విధంగా సాయం చేస్తోంది అని ఆయన అన్నారు. ఈ మొత్తంతో అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందని ఏపీకి అమరావతి కొత్త రాజధానిగా అవతరిస్తుందని చెప్పారు. ఇక అమరావతి రాజధానికి 15 వేల కోట్ల రూపాయలుగా ఇచ్చేఅప్పును రాష్ట్ర ప్రభుత్వం

టాలీవుడ్‌పై రేవంత్ అసహనం!

హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ : నంది అవార్డుల స్థానంలో తెలంగాణ ప్రతిభకు గద్దర్ అవార్డులను ఇచ్చేందుకు పరిశ్రమ సూచనలు సలహాలు కావాలని కోరినా దానికి టాలీవుడ్ స్పందించలేదని సీఎం రేవంత్ నిరాశను వ్యక్తం చేసారు. ఈ ఏడాది జనవరి 31న రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా నిర్వహించిన అధికారిక గద్దర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించిన **మిగతా 2లో..**

ఇండియా కూటమికి
జగన్ మద్దతు ?

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఏపీ రాజకీయాల్లో అతి పెద్ద రాజకీయ భూకంపం లాంటి పరిణామం చోటు చేసుకోబోతుందా అంటే ఢిల్లీలో జరుగుతున్న సన్నివేశాలు అవును అనేలా ఉన్నాయి. జగన్ పట్ల కాంగ్రెస్ పూర్తి సానుకూలతను కనబరుస్తోంది అని అంటున్నారు. జగన్ ని ఇండియా కూటమిలో చేర్చుకోవడానికి కాంగ్రెస్ పూర్తి స్థాయిలో సుముఖంగా ఉందని అంటున్నారు. దానికి కారణం ఇండియా కూటమిలోని కీలకమైన పార్టీల నుంచి కాంగ్రెస్‌కి ఒత్తిడి వస్తోందని అంటున్నారు. తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే అధినేత ముఖ్యమంత్రి స్టాలిన్ వైసీపీని ఇండియా కూటమిలోకి చేర్చేందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు అని అంటున్నారు. ఆయన జగన్ కి సన్నిహితులు అన్న సంగతి తెలిసిందే. జగన్ 2019లో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినపుడు స్టాలిన్ ముఖ్య అతిధిగా వచ్చారు అని కూడా గుర్తు చేస్తున్నారు. మరో వైపు చూస్తే యూపీకి చెందిన అతి పెద్ద పార్టీ సమాజ్ వాదీ పార్టీ అధినేత మాజీ సీఎం అఖిలేష్ **మిగతా 2లో..**

వయనాడ్ జిల్లాలో
మరణ మృదంగం
ముందుకు సాగేకొద్దీ ఆందోళన... 107 మంది మృతి... 600 మందీ ఎక్కడ?

వయనాడ్ : కేరళలోని వయనాడ్ జిల్లాలో భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టించాయి. ఈ ప్రకృతి ప్రకోపం కారణంగా ఎన్నో ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఈ ఘోర విపత్తులో ఇప్పటివరకూ 107 మంది మృతిచెందినట్లు రాష్ట్ర రెవిన్యూ ఆఫీస్ వెల్లడించింది. ఇంకా పదుల సంఖ్యలో ప్రాణాలు ఆ శిధిలాల కింద అసువులు బాసి ఉంటాయని అంటున్నారు. అవును... కేరళలోని వయనాడ్ జిల్లాలో ప్రకృతి ప్రకోపం తీవ్రస్థాయికి చేరినట్లుగా మారిపోయింది పరిస్థితి! ఈ జిల్లాలోని మెప్పాడి, చురల్మల, ముండకై ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత ఆందోళన కరంగా ఉంది. తొలుత అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో మండకై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడగా.. సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి వెళ్లారు. అక్కద **మిగతా 2లో..**

జగనన్నా!
నీవు నేర్పిన విద్యయే

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయాక టీడీపీ, జనసేన పార్టీ అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లను మించి వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు.. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ విగ్రహాలను కూలగొట్టించారని.. అందుకు ప్రతిఫలంగా ఇప్పుడు వైఎస్సార్ విగ్రహాలను టీడీపీ కూలగొడుతోందన్నారు. అహంకారమే వైఎస్ జగన్ పతనానికి కారణమని స్పష్టం చేశారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ విగ్రహాలను కూల్చకుండా ఉండి ఉంటే.. ఈరోజు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. అలాగే ఎన్టీఆర్ **మిగతా 2లో..**

చమురు సహజవాయువుల సంస్థ ప్రతినిధులు
స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ ప్రతినిధి : చమురు సహజ వాయువుల సంస్థల ప్రతిని ధులు స్థానికంగా, సహజ వాయువుల నిక్షేపాలు బయటకు తీస్తున్న ప్రాంతాలలో ప్రాజెక్ట్ నిర్మాణంలో నైపుణ్యత అవసరం లేని పనులు నిరుద్యోగ యువతకు కల్పిస్తూ జీవనోపాదులు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెంపుదలకు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు చమురు సహజవా యువుల సంస్థ తూర్పు ప్రాంత ఆఫ్ సోర్ ఎసెట్ కాకినాడ ప్రతినిధులు మరియు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి జిల్లా పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించి 10 అభివృద్ధి బావుల డ్రిల్లింగ్, 2 మానవరహిత ప్లాట్‌ఫారమ్‌లు ఆఫ్‌షోర్ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఆఫ్‌షోర్ కృష్ణా గోదావరి బేసిన్ లో బ్లాకుల యొక్క ప్రతిపాదిత సమగ్ర అభివృద్ధి, కోనసీమ జిల్లా, ఓడలరేవులో గ్యాస్ ప్రాసెసింగ్ సౌకర్యంపై పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓఎన్జిసి వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓడలరేవు నందు 300 ఎకరాల విస్తీర్ణంలోగల ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణాల గూర్చి ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టపరమైన నిబంధనల ప్రకారం ప్రాజెక్టు చుట్టుపక్కల పది కిలోమీటర్ల పరిధిలో 42 **మిగతా 2లో..**

నెలతిరక్క ముందే బండ్ల క్రిష్ణమోహన్
ఘర్ వాపసీ!

హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ : తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక సంఘటన చోటు చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుండి 26 మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేసుకోవాలన్న కాంగ్రెస్ ప్రయత్నాలకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ నుండి ఇప్పటి వరకు చేరిన పది మంది ఎమ్మెల్యేలలో ఒకరు తిరిగి తాను బీఆర్ఎస్ పార్టీతోనే కొనసాగుతానంటూ ఈ రోజు బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిశాడు. ఈ సంఘటన కాంగ్రెస్ లో కలకలం రేపింది. రేవంత్ సొంత జిల్లాకు చెందిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి ఈ నెల 6న రేవంత్ **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

ఉక్కుపాదం

సురేశ్ కన్నా ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. 'లవ్ జిహాద్' పేరుతో కుట్ర పన్ని బలవంతంగా మత మార్పిడికి యత్నిస్తే 20 ఏళ్ల జైలు శిక్ష లేదా యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తామని యోగి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటి వరకు లవ్ జిహాద్‌కు పాల్పడితే రూ. 50 వేల జరిమానాతోపాటు పదేళ్ల జైలు శిక్ష ఉండేది. కానీ, ఇకపై మరింత కఠినంగా వ్యవహరించాలని యోగి సర్కారు నిర్ణయించింది. ఈ క్రమంలోనే యాంటీ లవ్ జిహాద్ (మత మార్పిడి వ్యతిరేక) బిల్లులో శిక్ష కాలం పెంచుతూ సవరణలు చేసి అసెంబ్లీలో ఆమోదింపచేసింది. అంతేగాక, లవ్ జిహాద్ కు పాల్పడినట్లు ఇప్పటి వరకు నేరుగా బాధితులు గానీ, బాధిత కుటుంబం కానీ ఫిర్యాదు చేస్తేనే చర్యలు తీసుకునేవారు. ఇకపై ఈ నిబంధనలో కూడా సవరణ చేశారు. బలవంతపు మత మార్పిడులపై ఎవరు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకునేలా చట్టంలో మార్పులు చేశారు. పోలీసులకు లిఖితపూర్వకంగా కన్వర్షన్లపై ఫిర్యాదు చేయవచ్చు. లవ్ జిహాద్ కేసులను నాన్ బెయిలబుల్ కేసులుగా పరిగణించాలని యోగి ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, యాంటీ లవ్ జిహాద్ బిల్లుకు సంబంధించిన ఆర్డినెన్స్ నవంబర్ 2020న విడుదల చేశారు. ఇప్పుడు అసెంబ్లీ ఆమోదంతో యాంటీ లవ్ జిహాద్ చట్టం 2021ని తక్షణమే అమల్లోకి తీసుకురానుంది. హిందూ యువతులే లక్ష్యంగా ప్రేమ ముసుగులో వివాహం చేసుకుని ముస్లిం మతంలోకి మార్చే కుట్ర (లవ్ జిహాద్) దేశంలో జరుగుతోందని బీజేపీ గత కొంతకాలంగా పేర్కొంటున్న విషయం తెలిసిందే.

లోకేష్ గురి

చేసుకున్నారు. ఇప్పుడు వీటి పైన లోకేష్ గురి పెట్టారు. నాట పథకాల పేర్లను పూర్తిగా మార్పు చేసారు. అమలులోనూ మార్పులు చేస్తున్నారు. పథకాలకు ఖరారు చేసిన కొత్త పేర్లను లోకేష్ వెల్లడించారు.

పథకాల పేర్లను మార్పు : ఏపీ ప్రభుత్వం పలు పథకాల పేర్లను మార్పు చేసింది. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగిస్తూనే.. పేర్లలో మార్పులు చేస్తూ నిర్ణయించింది. పాఠశాల విద్యాశాఖలో పలు పథకాల పేర్లు మారుస్తున్నట్లు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. జగనన్న అమ్మఒడి పేరును తల్లికి వందనంగా మార్చారు. జగనన్న విద్యా కానుక పథకాన్ని సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర అని, జగనన్న గోరుముద్దను డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా మార్పు చేసారు.

డొక్కా సీతమ్మ పేరు : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నా క్యాంటీన్లకు డొక్కా సీతమ్మ పేరు పెట్టాలని గతంలో అభిప్రాయపడ్డారు. దీంతో, కొన్ని క్యాంటీన్లకు ఈ పేరు పెడతారనే చర్చ జరిగింది. కానీ, ఇప్పటి వరకు జగనన్న గోరుమద్దుగా అమలు చేసిన పథకానికి డొక్కా సీతమ్మ మధ్నాహ్న బడి భోజనంగా మార్చారు. అదే విధంగా.. మన బడి - నాడు నేడును మన బడి - మన భవిష్యత్తు అని, స్వేచ్ఛ పథకాన్ని బాలికా రక్ష అని, జగనన్న ఆణిముత్యాలును అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం అని మారుస్తున్నట్లు ఎక్స్‌లో వివరించారు.

ఆర్డినెన్స్

ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆర్థికంగా అత్యంత వెనుకబాటులో ఉండే దళిత వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

ఏపీలో మరో కొత్త పథకం.. కావల్సిన అర్హత పత్రాలు

ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబునాయుడు సారధ్యంలో జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీల్లో ఇచ్చిన విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రయత్నం చేస్తోంది. దీనిలో భాగంగా పెంచిన పింఛన్లతోపాటు అన్న క్యాంటిన్లు ప్రారంభమయ్యాయి. వచ్చేనెల 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించే అవకాశం ఉంది. స్త్రీలకు నెలకు రూ.1500 అందించే పథకంపై కసరత్తు జరుగుతోంది. మహాశక్తి పథకంలో భాగంగా సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందిస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు ప్రకటించారు. దీన్ని త్వరలోనే అమలు చేయబోతున్నారు. ఈ పథకానికి ఎవరు అర్హులు, ఏ పత్రాలు కావాలి అనే విషయాలను తెలుసుకుందాం. దారిద్ర్యరేఖకు దిగువన ఉండాలి దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు దీపం యోజన పథకం కింద నెలకు మూడు ఉచిత సిలిండర్లు అందజేయాలని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. వీటిని పొందాలనుకునేవారు రాష్ట్రవాసులై ఉండాలి. ఇంటికి ఒక గ్యాస్ కనెక్షన్ మాత్రమే ఉండాలి. ఒకటి కంటే ఎక్కువ ఉంటే ఈ పథకానికి అనర్హులు. ఆధార్ కార్డుతో లింకైన ఫోన్ నెంబరు, విద్యుత్తు బిల్లు, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ పత్రాలు, ఫొటో ప్రూఫ్, చిరునామా ధ్రువీకరణ పత్రాలు అవసరమవుతాయి. త్వరలోనే దీనికి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించబోతున్నారు. ఏ తేదీ నుంచి అనే విషయమై ప్రభుత్వం త్వరలోనే ప్రకటన చేయబోతోంది.

లిక్కర్ వ్యాపారం ?

హెూలో గ్రామ్ స్టిక్కర్లు కూడా నకిలీ అని విజిలెన్స్ అధికారులు, ఎక్సైజ్ శాఖ అదికారులు అనుమానం వ్యక్తం చెయ్యడం కలకలం రేపుతోంది. ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వంలో ఎంత మద్యం కొనుగోలు చేశారు ? ఎంత మద్యం విక్రయించారు ? అనే విషయం లెక్కలు తేలడం లేదని సీఐడీ అధికారులు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ డిపోల నుంచి కాకుండా నేరుగా మద్యం తయారీ కంపెనీల నుంచి మద్యం కొనుగోలు చేసి తరువాత నకిలీ హెూలో గ్రామ్ స్టిక్కర్లు అతికించి మద్యం విక్రయించారని సీఐడీ అధికారుల ప్రాథమిక విచారణలో వెలుగు చూసిందని తెలిసింది. ఎక్సైజ్ శాఖ డిపోల నుంచి ఏడాదికి 13. 68 లక్షల మద్యం, బీరు బాటిళ్ల కొనుగోలులో, ఆ మద్యంకు అతికించిన హెూలో గ్రామ్ స్టిక్కర్ల టెండర్లలో గోల్ మాల్ చేశారని విజిలెన్స్ అధికారుల విచారణలో వెలుగు చూసింది. ఆంధ్రప్రదేశ్ బెవరేజస్ కార్పోరేషన్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి తన అధికారం అడ్డం పెట్టుకుని నిబంధనలకు విరుద్ధంగా మద్యం బాటిల్స్ కు వేసే హెూలో గ్రామ్ టెండర్లను కట్టబెట్టినట్లు ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ అధికారుల విచారణలో వెలుగు చూసింది.

ఏ.పీ.ఎం.పి.ఏ.జిల్లా కన్వీనర్ రాయవరపు ప్రభాకర్

కో -కన్వీనర్లుగా బి. సుకుమార్,మొల్లి శ్రీనివాస్ యాదవ్‌లు

కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ.పీ.ఎం.పి. ఏ.)కాకినాడ జిల్లా కన్వీనర్ గా రాయవరపు ప్రభాకర రావు, కో కన్వీనర్లుగా బి సుకుమార్, మొల్లి శ్రీనివాస్ యాదవ్ లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ ప్రకటించారు. మంగళవారం స్థానిక ఆర్, బి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వీర్ల శ్రీరామ్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ పనిచేస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులు వృత్తి పరంగానే కాక జర్నలిస్ట్ లకు ఉన్న సంక్షేమ పథకాలు కూడా కోల్పోయి ఇబ్బంది పడ్డారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే జర్నలిస్టు సంక్షేమంపై రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి, నూతన సమాచార కమిషనర్ కు వినతిపత్రాలు సమర్పించామన్నారు.అందులో భాగంగా జర్నలిస్టుల హెల్త్ కార్డు పునరుద్ధరణ జరిగిందని అందుకు సమాచార, ఆరోగ్య శాఖ మంత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడియేషన్ పరంగా గత ప్రభుత్వం విధించిన నిబంధనలను సరళీకరించాలని, వర్కింగ్ జర్నలిస్టు అందరికీ అక్రిడిటేషన్ మంజూరు చేయాలని,జర్నలిస్టు హెల్త్ కార్డు పరిమితి 5 లక్షలకు పెంచాలని, తక్షణమే జర్నలిస్టుల 10 లక్షల భీమా సౌకర్యాన్ని 20 లక్షలకు పెంచి పునరుద్ధరించాలని ఆయన డిమాండు చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిస్వార్థంగా సేవలను అందిస్తూ చనిపోయిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు, 20 సంవత్సరాలు జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వహిస్తున్న జర్నలిస్టులందరికీ పలు రాష్ట్రాలలో అమల్లో ఉన్న విధంగా నెలకి రూ.10,000 గౌరవ పెన్షన్ స్కీమును అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇంటి స్థలం,ఇళ్ల నిర్మాణంకు ప్రభుత్వం సానుకూలంగా జీవో ఇవ్వాలని ఆయన కోరారు. ఏపీ.ఎం.పి. ఏ.కాకినాడ జిల్లాకన్వీనర్ గా నియమితులైన రాయవరపు ప్రభాకర్ నేతృత్వంలో కో ం కన్వీనర్ లు బి.సుకుమార్,శ్రీనివాస్ యాదవ్ లు కాకినాడ జిల్లాలో సభ్యత్వం పూర్తి చేసుకుని ఏపీ.ఎంపి. ఏ.రాష్ట్ర నాయకులు బి.రమేష్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సోని,దేవు మహేశ్వర రావు,కె వి వి. సుబ్బారావు,మర్రా చిట్టిబాబు, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

జంప్ జిలానీ!

ఉభయగోదావరి జిల్లాల్లో వైసీపీ నేతలు జనసేన పార్టీ వైపు చూస్తున్నారని టాక్ నడుస్తోంది. పవన్ కళ్యాణ్ ను తిట్టడం ద్వారా తాము నష్టపోయామని వైసీపీ నేతలు బహిరంగంగానే అంగీకరిస్తున్నారు. రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఇదే విషయాన్ని ఒప్పుకున్నారు. రాజకీయాల్లో చిరంజీవిలాగే పవన్ చేస్తాడని సందేహాలు వ్యక్తం చేసిన కాపు కమ్యూనిటీ 2019లో వైసీపీ వెంట నడిచింది. అయితే పవన్ స్వయంగా ఆ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ పార్టీని నడిపించారు. ఎక్కడా వెనుకంజ వేయలేదు. దీంతో ఆ కమ్యూనిటీ మొత్తం ఇటీవల ఎన్నికల్లో పవన్ వెంట నడిచింది. భవిష్యత్తులోనూ ఇదే కొనసాగే అవకాశముందని అంటున్నారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ చాలా బలంగా ఉన్న ఉభయ గోదావరి జిల్లాల్లో వైసీపీ నేతలు జనసేన పార్టీలో చేరడానికి చూస్తున్నారని టాక్ నడుస్తోంది. ముఖ్యంగా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన నేత, మాజీ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆయన తనయుడు పిల్లి సూర్యప్రకాశ్, తదితరులు ఈ కోవలో ఉన్నారని చెబుతున్నారు. 2019లో దొరబాబు వైసీపీ తరఫున పిఠాపురంలో గెలుపొందారు. అయితే 2024 ఎన్నికల్లో జగన్ ఆయనకు సీటు ఇవ్వలేదు. నాడు కాకినాడ ఎంపీగా ఉన్న వంగా గీతను పిఠాపురంలో పవన్ పై పోటీకి దింపారు. అటు వంగా గీత, ఇటు పెండెం దొరబాబు కూడా పవన్ కళ్యాణ్ సామాజికవర్గానికి చెందినవారే కావడం గమనార్హం. పెండెం దొరబాబు, వంగా గీతలకు తోడు ముద్రగడ పద్మనాభం కూడా పిఠాపురంలో విజయానికి గట్టి ప్రయత్నం చేశారు, సాక్షాత్తూ నాటి సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారానికి చివరి రోజు పిఠాపురంలోనే సభ నిర్వహించారు. ఇంత చేసినా పవన్ కళ్యాణ్ ఘనవిజయాన్ని ఆపలేకపోయారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం కావడం, కీలకమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రిగా ఉండటం.. ఈ శాఖల ద్వారా గ్రామాల్లో జనసేన పార్టీని క్షేత్ర స్థాయి వరకు బలంగా విస్తరించాలని నిర్ణయించుకోవడం వంటి కారణాలతో వైసీపీ నేతలు జనసేన పార్టీ వైపు చూస్తున్నారని టాక్ నడుస్తోంది. చాలా నియోజకవర్గాల్లో ఇప్పటికీ జనసేన పార్టీకి గట్టి నాయకులు లేరు. ఈ నేపథ్యంలో ఆ పార్టీలో చేరితే వచ్చే ఎన్నికల్లో ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేసే అవకాశం దక్కుతుందనే యోచనలో గోదావరి జిల్లాల వైసీపీ నేతలు ఉన్నారని సమాచారం. దీంతో జనసేనలో చేరికకు మంతనాలు జరుపుతున్నారని తెలుస్తోంది.

అమరావతికి ఇచ్చేది అప్పు !

తీర్చాలా లేక కేంద్ర ప్రభుత్వం తీర్చాలా అన్న దాని మీద స్పష్టత రావాల్సి ఉందని జీవీఎల్ అన్నారు. అయితే ఏపీకి రాజధాని అవసరం ఉందని అందుకే రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్ల రూపాయలను రుణ రూపంలో తీసుకుని కేంద్రం ఏపికి ఇస్తోందని ఆయన వివరించారు. ఈ అప్పుని కూడా దీర్ఘకాలంలో తీర్చే విధంగా వెసులుబాటు ఉంటుందని జీవీఎల్ చెప్పారు. అయితే దీనిపైన పూర్తి వివరాలు రావాల్సి ఉందని అన్నారు. ఏపీ విభజన తరువాత పూర్తిగా నష్టపోవడానికి కారణం రాజధాని లేకపోవడమే అని జీవీఎల్ అన్నారు. ఆ లోటుని కేంద్రం పూర్తి చేస్తోందని చెప్పారు. కేంద్ర బడ్జెట్ అయితే బ్రహ్మాండంగా ఉందని ఆయన మెచ్చుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా చేసుకుని కేంద్ర బడ్జెట్ లో అనేక కీలకమైన రంగాలకు కేటాయింపులు చేశారని గుర్తు చేసారు. ఈ బడ్జెట్ అన్నది అన్ని వర్గాలు మెచ్చేలా ఉందని అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వికసిత ఏపి లక్ష్యంగా ప్రజలకు ఉపయోగపడేలా కేటాయింపులు చేశారని ఆయన చెప్పారు. ఈ బడ్జెట్ వల్ల వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా వున్న ఏపి ఇకపై పారిశ్రామిక ప్రగతి సాధిస్తుందని జీవీఎల్ చెప్పుకొచ్చారు. విశాఖ- చెన్నై కారిడార్ లో కొప్పర్తి లో పారిశ్రామిక నగరం నిర్మాణం చేపడతారని, అలాగే మౌలిక సదుపాయాల అభివృద్ధికి గతంలో 11 వేల కోట్లు కేంద్రం అందించిందని ఆయన చెప్పారు. అలాగే బడ్జెట్ లో వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి కూడా ఇచ్చారని చెప్పారు. డబుల్ ఇంజన్ అభివృద్ధికి ఈ బడ్జెట్ ఒక సూచికనే చెప్పాలని అన్నారు. ఇదిలా ఉండగా వైసీపీ అధినేత జగన్ మీద జీవీఎల్ సెటైర్లు వేశారు. ప్రతిపక్ష హెూదా చట్టబద్ధంగా వచ్చే హక్కు అని అది డిమాండ్ చేస్తే వచ్చేది కాదు అని అన్నారు. పది శాతం లేని సీట్లు లేని వారు ప్రతి పక్ష హెూదా అడగడం సరికాదని అన్నారు. అయినా ప్రజల సమస్యలు పై పోరాటం చెయ్యడానికి హెూదా ఉండాలా అని జగన్ ని నిలదీశారు. అదే విధంగా జగన్ కోరినట్లుగా ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టాలలన్నది అనవసరమైనదిగా ఆయన చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని కేంద్రం తప్పకుండా ఆదుకుంటుందని జీవీఎల్ చెప్పారు.

రేవంత్ అసహనం!

సంగతి తెలిసిందే. నంది అవార్డుల స్థానంలో తెలంగాణ ప్రతిభకు గద్దర్ అవార్డులను ఇచ్చేందుకు పరిశ్రమ సూచనలు సలహాలు కావాలని కోరినా దానికి టాలీవుడ్ స్పందించలేదని సీఎం రేవంత్ నిరాశను వ్యక్తం చేసారు. ఈ ఏడాది జనవరిలో ప్రతిష్టాత్మకమైన నంది అవార్డులను గద్దర్ అవార్డులతో భర్తీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి మరోసారి ప్రకటించారు. ఈ కొత్త ప్రయత్నాన్ని ఎలా సమర్థవంతంగా అమలు చేయాలనే దానిపై అభిప్రాయాన్ని, సలహాలను అందించాలని తెలుగు చిత్ర పరిశ్రమను ఆయన కోరారు. దీనికోసం పిలుపునిచ్చినప్పటికీ, సినీ పరిశ్రమ మౌనంగా ఉండటంతో ముఖ్యమంత్రి ఆందోళనను వ్యక్తం చేసారు. తాను నిరాశ చెందానని అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో చేసిన సేవలను, విజయాలను గౌరవించే విధంగా గద్దర్ అవార్డులను ప్రకటించామని, అయితే పరిశ్రమ పెద్దల నుంచి ఎలాంటి స్పందన లేకపోవటం నిరుత్సాహకరమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం రవీంద్రభారతిలో ప్రముఖ తమిళ రచయిత, ఉద్యమకారుడు శివశంకరికి "విశ్వంభర డాక్టర్ సి. నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం" అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

జగన్ మద్దతు ?

యాదవ్ సైతం జగన్ ని ఇండియా కూటమిలోకి తీసుకుని రావాలని అనుకుంటున్నారు అని అంటున్నారు. జగన్ ఆధ్వర్యంలో ఇటీవల ఢిల్లీలో జరిగిన వైసీపీ ధర్నాకు అఖిలేష్ యాదవ్ వచ్చిన సంగతిని కూడా ముందుకు తెస్తున్నారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్ తో పాటు ఇతర పార్టీలు కూడా వైసీపీని ఇండియా కూటమిలోకి తీసుకుని రావడం మంచిదని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఏపీలో వైసీపీ తమతో కలసి వస్తే కూటమిలోకి చేర్చుకోవాలని ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ఎంపీలతో సోనియా గాంధీ పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో ఒక కీలక సమావేశాన్ని నిర్వహించబోతున్నారు అని అంటున్నారు. బుధవారం ఈ సమావేశం జరుగుతుందని అంటున్నారు. పార్లమెంట్ బడ్జెట్ సెషన్ లో ఎలా వ్యవహరించాలి అన్న దానిపైన లోక్ సభ రాజ్యసభ కాంగ్రెస్ ఎంపీలకు సోనియా గాంధీ డైరెక్షన్ ఇస్తారని అంటున్నారు. ఈ సమావేశంలోనే వైసీపీ విషయంలో కాంగ్రెస్ పెద్దల మధ్య ఒక చర్చ సాగుతుందని అంటున్నారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా పాలు పంచుకుంటారు అని అంటున్నారు.

మరణ మృదంగం

కొంతమంది బాధితులను సమీపంలోని చురల్మల పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పంపించారు. అయితే తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో ఆ స్కూల్ సమీపంలో కొండచరియలు పడ్డాయి. దీంతో.. ఆ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, షాపులు అన్నీ బురదలో కొట్టుకుపోయాయి. ఈ సమయంలో శిథిలాల కింద చిక్కుకొని సాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్న వారిని కాపాడేందుకు సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. ఇందులో భాగంగా... ఆర్మీ, ఎన్.డీ.ఆర్.ఎఫ్. సాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ సమయంలో మంగళవారం మధ్యాహ్నం మరోసారి కొండచరియలు విరిగిపడినట్లు చెబుతున్నారు. ఇలా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తోడు.. కొండచరియలు విరిగి పడుతుండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని అంటున్నారు. మరోపక్క ఈ సహాయక చర్యలు ముందుకుసాగే కొద్దీ ఆందోళనకరమైన విషయాలు వెల్లడవుతున్నాయని అంటున్నారు. ఇందులో భాగంగా తాజాగా 600 మంది అచూకీ గల్లంతైందనే విషయం ఇప్పుడు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది! ముండకై ప్రాంతంలో ఉన్న కాఫీ, తేయాకు, యాలకుల తోటల్లో పనిచేసేందుకు వెస్ట్ బెంగాల్, అస్సాం రాష్ట్రాల నుంచి వందల మంది కార్మికులు వస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే హారిసన్ మలయాళీ ప్లాంటేషన్ లిమిటెడ్ లో పనిచేయడానికి సుమారు 600 మంది వచ్చారంట. వీరంతా ముండకైలీనే నివాసం ఉంటున్నారని చెబుతున్నారు. ఈ సమయంలో కంపెనీ జీఎం స్పందిస్తూ షాకింగ్ విషయాలు వెల్లడించారు. ఇందులో భాగంగా తమ కార్మికులతో ఇప్పటివరకూ సంప్రదించలేకపోయినట్లు తెలిపారు.. దీనికి తోడు మొబైల్ నెట్ వర్క్ కూడా పనిచేయడం లేదని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో వరదలో కొట్టుకుపోయినవారి గురించి, ఆచూకీ తెలియకుండా ఉన్నవారి గురించి అన్వేషణ సాగిస్తున్నారు. ఇందులో భాగంగా జాగిలాలు, డ్రోన్ల సాయాన్ని తీసుకున్నారు. ఇదే సమయంలో... నౌకాదళానికి చెందిన 30మంది గజైఇతగాళ్లనూ రప్పించారు. మరోవైపు వయనాడ్ జిల్లాలోని విపత్తు నేపథ్యంలో రాష్ట్రం రెండు రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది.

పాడి రైతులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాణా, మందులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ : కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో వరద ముంపు ప్రాంత పాడి రైతులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాణా మరియు మందులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.ఈ కార్యక్రమంలో పల్లి భీమరావు, గణిశెట్టి వీరేష్ మాకే నాగభూషణం,భల్ల సుధారాణి, నూకల వీరన్న దునబోయిన బుజ్జి కూటమి నాయకులు, అధికారులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నీవు నేర్పిన విద్యయే

యూనివర్సిటీ పేరును మార్చి వైఎస్సార్ పేరును పెట్టకపోయి ఉంటే ఇదంతా జరిగేది కాదని స్పష్టం చేశారు. తనను, తన తల్లి విజయమ్మను దూషించేవారే వైసీపీలో పెద్ద నాయకులుగా చలామణి అవుతున్నారని షర్మిల ఎద్దేవా చేశారు. అసెంబ్లీకొచ్చి ప్రజాసమస్యలపై నిలదీయాలని తాను డిమాండ్ చేస్తుంటే.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కొమ్ముకాస్తున్నానంటూ వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. వైఎస్సార్ సీపీలో వైఎస్సార్ ను ఎప్పుడో వెళ్లగొట్టారని షర్మిల హాట్ కామెంట్స్ చేశారు. వైఎస్ఆర్ పార్టీలో వై అంటే వైవీ సుబ్బారెడ్డి, ఎస్ అంటే సాయిరెడ్డి, ఆర్ అంటే రామకృష్ణారెడ్డి అని షర్మిల ఎద్దేవా చేశారు. జగన్ మూర?త్వానికి ఆయన్ను మ్యూజియంలో పెట్టాలని షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు, జగన్ కు చంద్రబాబు పిచ్చి పట్టుకుందన్నారు. గతంలో జగన్ ను అద్ధంలో చూసుకోమని చెప్పానని, ఇప్పుడు కూడా అద్దంలో ఆయనకు చంద్రబాబే కనబడుతున్నాడని ఎద్దేవా చేశారు. జగన్ ను విమర్శిస్తుంటే తనను కించపరుస్తూ వైసీపీ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. తనను కించపరిచేంత ద్వేషం జగన్ కు ఉన్నా.. ఆయనపై తనకు ద్వేషం లేదని షర్మిల తెలిపారు. ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా అని నిలదీశారు. తప్పు చేస్తే తాము ఎవరినైనా నిలదీస్తామని స్పష్టం చేశారు. జగన్ అసెంబ్లీకి వెళ్లడం లేదు కాబట్టే దాన్ని తప్పని చెప్పానన్నారు. అసెంబ్లీని గౌరవించడం లేదు కాబట్టే రాజీనామా చేయాలని డిమాండ్ చేశానన్నారు. వైఎస్సార్ లా జగన్ కు పోరాటం చేయడం చేతకాదన్నారు. వైసీపీకి మీడియా పాయింటే ఎక్కువని ఎద్దేవా చేశారు. జగన్ రూ.3 వేల కోట్లతో ప్రతి ఏటా ధరల స్థిరీకరణ నిధి అన్నారని గుర్తు చేశారు. అలాగే 4 వేల కోట్లతో పంటనష్ట పరిహారమన్నారన్నారు. కానీ వాటిని అమలు చేయలేదున్నారు.

స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

గ్రామాలు ఉన్నాయని ప్రాజెక్టు మూలంగా పర్యావరణానికి సంబంధించి త్రాగునీరు కాలుష్యం భూసార కాలుష్యం, వ్యవసాయ భూమి కలుషితమై నిస్సారంగా మారడం పశువులు జంతువుల జీవవైవిధ్యానికి ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయా అన్న కోణంలో సర్వే చేపట్టాలన్నారు.,నెల ముందుగా నోటీసులు జారీ చేస్తూ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించి చుట్టుపక్కల ప్రజలకు ప్రాజెక్టు నిర్వహణ తీరుతెన్నుల పట్ల ప్రాజెక్టు మూలంగా వెలువడే వ్యర్థా లు వాయువులు తదితర అంశాల పట్ల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విశదీకరించి మినిట్స్ రూ పొందిస్తూ ప్రజలు లేవనెత్తిన ప్రతి అంశానికి సంపూర్ణమైన స్పష్టతను ఇవ్వాలని ఆదేశించారు.. అదేవి ధంగా పర్యావరణ పరంగా ఒక ఏజెన్సీని ఏర్పాటు చేసి ప్రతి ఏడాది అధ్యయనం చేస్తూ ప్రాజెక్టు నిర్వ హణ మూలంగా ఏ విధమైన హాని కరపరిస్థితులు లేవని ధ్రువీకరించా ల్సి ఉంటుంద న్నారు. ము ఖ్యంగా వ్యవసాయ భూములు కలుషితం కాకుండా చుట్టుపక్కల ప్రజల జీవనానికి ఏ విధమైన అడ్డం కులు లేని పర్యావరణ పరిస్థితులు నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భూసార స్థితిగతులను ఎప్పటికప్పుడు 8 పారామీటర్లలో విశ్లేషించాలని ఆయన ప్రతిని ధులకు స్పష్టం చేశారు చుట్టుపక్కల గ్రామాలలో సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించి ఆ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణ పనులలో స్థానిక ప్రజానీక జీవనోపాదులకు ఉద్యోగాలు కల్పన కు చట్టపరంగా చర్యలు తీసుకుని వారి అభ్యున్నతికి కార్పొరేట్ సామాజిక బాధ్యత పరంగా పాటుపడాలని కోరారు. అదేవిధంగా గ్రామాలలో సి ఎస్ ఆర్ ద్వారా విద్య వైద్య మౌలిక సదుపాయాల మెరుగుదలకు నిధు లు కేటాయించాలని సూచించారు అలాగే త్రాగునీరు రోడ్లు వంతెనలు నిర్మాణాలకు తగిన ఆర్థిక సహకారం అందించాలన్నారు .ఈ కార్యక్రమం లో సీజీఎం మెకానికల్ నిర్మల్ కుమార్, హెడ్ హెచ్ ఎస్ సి మేనేజర్ భాస్కరరావు, ,ప్రొడక్షన్ జనరల్ మేనేజర్ ఏ గుప్తా, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ సందీప్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘర్ వాపసీ!

సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నాడు. సరిగ్గా 26 రోజులకే ఆ పార్టీని వీడి తిరిగి బీఆర్ఎస్ లోకి వెళ్లిపోయాడు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న మరో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని పార్టీలో చేర్చుకుని రేవంత్ సొంత జిల్లా ఉమ్మడి పాలమూరు అంతా ఆయన వెనకే ఉందని చాటుకోవాలని భావిస్తున్న సమయంలో ఇది ఒక ఊహించని సంఘటనే. అసలు దీనికి కారణం ఏంటి ? అన్న చర్చ రాజకీయ వర్గాలలో మొదలయింది. ఒకటి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న వారికి ఇచ్చిన హామీల అమలులో ప్రోగ్రెస్ కనిపించడం లేదని, కండువా కప్పిన తరువాత వారి వైపు కన్నెత్తి చూడడం లేదని పొలిటికల్ సర్కిల్ లో చర్చ నడుస్తుంది. ఇక బీఆర్ఎస్ నుండి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మొదట కాంగ్రెస్ లో చేరాడు. ఆయనకు మంత్రి పదవి ఖాయం అని అన్నారు.

గజ్జనపూడి హై స్కూల్‌లో "శుభ దిన్" కార్యక్రమం



ఏలేశ్వరం విశ్వం వాయిస్ న్యూస్ : ప్రత్తిపాడు: ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు శిక్ష సప్తహ కార్యక్రమంలో భాగంగా శుభ దిన్ భోజనం కార్యక్రమం ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోనగాల అప్పలరాజు, హై స్కూల్ విద్య కమిటీ చైర్మన్ బర్ల లోవరాజు, గ్రామ టిడిపి నాయకులు దాకాకరపు కృష్ణ, పల్లా గోపిల ఆర్థిక సహాయంతో విద్యార్థులకు అదనపు ఆహారాన్ని అందించారు. ప్రభుత్వం అందించే మధ్యాహ్నం భోజనంతో పాటు అదనంగా అరటిపండు, స్వీటు, బజ్జి, పెరుగు అందించారు. ఈ ఆహారాన్ని వారే స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో జక్క సత్యనారాయణ, చంద్రాడ నాగేంద్ర, మోరుకుర్తి సుబ్బారావు, బుర్రె నగేష్, దాకారపు లోవరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎడిటర్ వాయిస్

మోసాలు అప్రమత్తత

సెల్ ఫోన్ల సంఖ్యతో పాటు వాటి ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల్లో ఆర్థిక నేరాల పెరుగుదల ఈ ఏడాది 47 శాతం నమోదైందని ఇటీవల నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. సెల్ ఫోన్ల ఆధారంగా ఆర్థిక లావాదేవీలు పెరుగుతుండటంతో నేరాలూ అదే స్థాయిలో ఎక్కువవుతున్నాయి. ఇటీవల అకౌంట్ టేకోవర్‌కు సంబంధించిన నేరాలే ఎక్కువగా నమోదవు తున్నాయి. ఈ సైబర్ నేరగాళ్లు వ్యాపార లావాదేవీలు జరిపే వారి ఈ-మెయిళ్లను హ్యాక్ చేస్తారు. అన్ సెక్యూర్డ్ ఈ-మెయిల్ ఐడీల లావాదేవీలను కొంత కాలం పరిశీలిస్తారు. అదును చూసుకుని నగదు చెల్లించాల్సిన వ్యక్తికి, నగదు తీసుకునే వ్యక్తిలా మెయిల్ పంపిస్తారు. బ్యాంక్ ఖాతా మారిందంటూ తమ ఖాతాను మెయిల్‌లో పొందుపరుస్తారు. దీంతో చెల్లింపులు సైబర్ నేరగాడి ఖాతాలోకి వస్తాయి. అందుకే ఖాతాలు మారినట్టుగా సమాచారం వస్తే అవతలి వ్యక్తిని, సంస్థను నేరుగా సంప్రదించి నిర్ధారించుకున్న తర్వాత డిపాజిట్ చేయడం ఉత్తమం. సినిమా హాళ్లు, షాపింగ్ మాల్స్ వంటి చోట్ల ఏదో ఒక సర్వే చేస్తున్నామని నమ్మబలుకుతుంటారు. ఈ-మెయిల్ ఐడీ, సెల్‌ఫోన్ నెంబరు రాసి డబ్బాలో వేస్తే డ్రా తీసి బహుమతి ఇస్తామని కూడా ఆశ పెడతారు. అలాంటి వారికి వివరాలిస్తే ఇబ్బంది. వారి దగ్గర నుంచి ఈ వివరాలను సైబర్ నేరగాళ్లుకొనేసి తమ పని కానిస్తున్నారు. మేం ఫలానా బ్యాంకు నుంచి మెయిల్ చేస్తున్నాం. భద్రతా చర్యల్లో భాగంగా అందరి వివరాలు తనిఖీ చేస్తున్నాం. మీ అకౌంట్ నెంబర్, పాస్‌వర్డ్ చెప్తే ఎవరూ ట్యాంపర్ చేయకుండా చర్యలు తీసుకుంటాం%ొ% అంటూ వచ్చే ఈ-మెయిల్‌కు స్పందిస్తే ఖాతా ఖాళీ అయిపోయినట్లే. ప్రపంచ వ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రోజుకు ఇలా కోటికి పైగా ఫిషింగ్ మెయిళ్లు పంపుతున్నట్లు అంచనా. కంప్యూటర్ ద్వారా జరిపే ప్రతి లావాదేవీని తెలుసుకునేందుకు కీ లాగర్స్ అనే సాఫ్ట్‌వేర్ వాడుతున్నారు. కంప్యూటర్‌ను వినియోగించిన వారు ఏ సమాచారం టైప్ చేశారో ఈ సాఫ్ట్‌వేర్‌తో తెలుసుకోవచ్చు. నెట్ కేఫ్‌ల్లోని సిస్టమ్స్‌లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. దీనితో కంప్యూటర్‌ను వాడుకున్న వారు టైప్ చేసిన సమాచారాన్ని తస్కరించి దుర్వినియోగం చేసేవాళ్లు పెరిగారు. షాపు లేదా పెట్రోల్ బంక్‌కు వెళ్లి, క్రెడిట్ కార్డుతో బిల్లు చెల్లించినపుడు కార్డు చెల్లింపు సమాచారానికి చెందిన ఒక కాపీ వారే ఉంచుకుంటారు. వారి దగ్గర ఉంచుకునే బిల్లు కాపీలో ఉన్న పేరు, కార్డు నెంబర్ ఉంటాయి. కార్డు వెనుక ఉన్న సివివి కోడ్‌ను అవతలి వ్యక్తులు నోట్ చేసుకుంటే మాత్రం%ొ%నెట్‌లో మీ ఖాతాతో వారు షాపింగ్ చేసుకోవచ్చు. ఒక్కోసారి స్కిమ్మర్లు వినియోగించి కార్డు డేటాను దొంగిలించి, మరో కార్డు తయారు చేసి జల్సా చేస్తున్నారు. ఈ కేసుల్లో నిందితులను పట్టుకోవడం దాదాపు అసాధ్యం. కాబట్టి, ప్రభుత్వం వీటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. కళాశాలలు, కార్యాలయాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి. సైబర్ నేరాలు భవిష్యత్తులో మరింతగా విస్తరిస్తాయనడంలో సందేహం లేదు. వీటి పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. సైబర్ నేరాలను పసిగట్టి నిందితులను అరెస్టు చేయాలంటే నిఘా వ్యవస్థలను సాంకేతికంగా బలోపేతం చేయాల్సి ఉంది. దేశ రక్షణకు సంబంధించిన ఎప్పటి కప్పుడు సరికొత్త సైబర్ వ్యూహాలను రచించాలి. అప్పుడే దేశానికి, దేశ ప్రజలకు సంపూర్ణ భద్రత లభించే అవకాశముంది.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

కనువిప్పు కావాలి

ప్రధాని మోడీ అధ్యక్షతన శనివారం జరిగిన నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశానికి ఏకంగా పది మంది ముఖ్యమంత్రులు దూరంగా ఉండటం, వారిలో ఇద్దరు ఎన్‌డిఎ భాగస్వాములు కావడం, వచ్చిన పశ్చిమబెంగాల్ సిఎం మధ్యలోనే వాకౌట్ చేయడం రాష్ట్రాల పట్ల కేంద్రం అనుసరిస్తున్న వివక్షపై నిరసనకు ప్రతిరూపం. దేశ రాజకీయాల్లో ఇదొక సంచలనం. కేంద్రంలో మూడవ సారి మోడీ ఏర్పాటు చేసిన సంకీర్ణ సర్కారు మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రాలకు తీరని అన్యాయం చేసింది. విపక్ష పాలిత రాష్ట్రాలపై తీవ్ర వివక్ష చూపింది. వరుసగా రెండు టర్మ్‌లు బిజెపి స్వంత మెజార్టీతో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు ఎలాగైతే రాష్ట్రాల హక్కులను హరించిందో సంకీర్ణంలోనూ అదే బాణీని కొనసాగించింది. తన ప్రభుత్వాన్ని నిలబెట్టిన టిడిపి, జెడియు అధికారంలో ఉన్న ఎ.పి., బీహార్ రాష్ట్రాలకు మాత్రమే కొద్ది మేర నిధులు విదిలించి, అపరిమితమైన హామీలు గుప్పించి, విపక్ష పాలిత రాష్ట్రాలకు పంగనామాలు పెట్టింది. కేంద్రం అవలంబించిన వలపక్షాన్ని నిరసిస్తూ 'ఇండియా' బ్లాక్‌లోని పార్టీలు అధికారంలో ఉన్న తమిళనాడు, కేరళ, జార?ండ్, పంజాబ్, తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ సిఎంలు నీతి ఆయోగ్ భేటీని బారుకాట్ చేశారు. జైలులో ఉండటం వలన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ సమావేశానికి రాలేదు. రాష్ట్రాల పట్ల కేంద్రం చూపుతున్న వివక్షపై మాట్లాడేందుకు రాగా ఐదు నిమిషాల్లోనే మైక్ కట్ చేశారని బెంగాల్ సిఎం మమత బెనర్జీ వాకౌట్ చేశారు. ఎన్‌డిఎ సంకీర్ణ ప్రభుత్వంలో కీలక భాగస్వామి, జెడియు చీఫ్, బీహార్ సిఎం నితీష్ కుమార్ సమావేశానికి దుమ్మా కొట్టడంతో దేశ రాజకీయాల్లో మరొకసారి కలకలానికి దారి తీసింది. డిప్యూటి సిఎంలు ఇద్దరు వచ్చినా నితీష్ గైర్హాజరీపైనే చర్చ. మరో ఎన్‌డిఎ భాగస్వామి పుదుచ్చేరి సిఎం రంగసామి సైతం సమావేశానికి రాలేదు. అసెంబ్లీ సమావేశాల వల్లనే రాలేదంటున్నా అంతగా అతకట్లేదు. అక్కడ అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యేది ఈ నెల 31. ఈ పరిణామాలను ఎన్‌డిఎలో పొడసూపిన పొరపొచ్చాలు కావొచ్చన్నది పలువురి భావన. కాగా 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశం (వికసిత్ భారత్) చేయాలన్న లక్ష్య సాధనకై రోడ్ మ్యాప్ రూపకల్పనకు నీతి ఆయోగ్ సమావేశమని కేంద్రం చెబుతోంది. మన దేశం రాష్ట్రాల సమాహారం. అలాంటప్పుడు రాష్ట్రాలను తొక్కేసి దేశాన్ని అభివృద్ధి చేయడం ఎలా సాధ్యమో బిజెపి, మోడీ చెప్పాలి. పేదరిక నిర్మూలన జరక్కుండా వికసిత భారత్ సాధ్యం కాదంటున్న కేంద్రం, రాష్ట్రాలకు నిధులివ్వకుండా పేదరిక నిర్మూలన ఎలా జరుగుతుంది? కేంద్రంలో రెండు టర్మ్‌లు పాలించిన బిజెపి, రాష్ట్రాల హక్కులను హరించింది. రాజ్యాంగ బద్ధంగా అందాల్సిన నిధులకు కోతలు పెట్టింది. విపక్ష పాలిత రాష్ట్రాలపై వివక్షతో పాటు గవర్నర్లను ఉపయోగించి ఇబ్బంది పెట్టింది. బలహీనమైన రాష్ట్రాలు, బలమైన కేంద్రం అన్నది ఆది నుంచీ ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం. దాన్నే బిజెపి తూచ అమలు చేస్తోంది. అభివృద్ధిలో వెనకబడ్డ, వివక్షకు గురైన ప్రాంతాలతో పాటు క్రమబద్ధమైన దేశాభివృద్ధి కోసం ప్రణాళికా సంఘం ఏర్పాటైంది. 2014లో బిజెపి సర్కారు రాగానే ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసి నీతి ఆయోగ్‌ను ప్రతిష్టించింది. నీతి ఆయోగ్ నయా-ఉదారవాద విధానాలను, కార్పొరేట్ అనుకూల చర్యలు, చట్టాల రూపకల్పనకే ఈ కాలంలో పని చేసింది. వికసిత్ భారత్‌కూ అదే పంథాను ప్రతిపాదించింది. రాష్ట్రాలు, ముఖ్యంగా వెనకబడ్డ రాష్ట్రాలు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐ) కోసం పోటీ పడాలని, పెట్టుబడులను ఆకర్షించేందుకు తగిన విధానాలు రూపొందించు కోవాలని దిశా నిర్దేశం చేసింది. ప్రోత్సాహకాలతో పాటు శాంతి భద్రతలను ప్రముఖంగా ప్రస్తావించింది. అంటే ప్రజల ప్రజాతంత్ర హక్కులను అణచివేయాలని చెప్పకనే చెప్పింది. విచిత్రమేమంటే కేంద్రం రాష్ట్రాలకు నిధులివ్వదు. కానీ రాష్ట్రం జిల్లాలకు నిధులివ్వాలని ఉచిత సలహా ఇచ్చింది. నీతి ఆయోగ్‌లో పాల్గొన్న ఎ.పి. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం తమకు కొత్తగా ఏమీ ఇవ్వలేదన్నారంటే భేటీ వలన రాష్ట్రాలకు ఒరిగేమీ లేదని అర్థమవుతుంది. నీతి ఆయోగ్ భేటీకి సిఎంలు రాకపోవడం వలన ఆయా రాష్ట్రాలకే నష్టమన్న నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వ్యాఖ్య సిఎంలను బెదిరించడమే అవుతుంది. సిఎంల నిరసనతోనైనా ఎన్‌డిఎ ప్రభుత్వం రాష్ట్రాల పట్ల వివక్షను విడనాడి రాజ్యాంగ బద్ధంగా నడుచుకునేనా?

ఒంగోలు నగర పాలక సంస్థలో

అడ్డగోలుగా అక్రమ సంపాదన

నేడే పదవి విరమణ అసిస్టెంట్ సిటీప్లానరు.. బాధితులు ఆందోళన చెందుతున్నారు

అనధికార లేఔట్లే టార్గెట్...ఎవడైతే నాకేంటి... అప్పుడు సక్రమం - ఇప్పుడు అక్రమం

ఒంగోలు, విశ్వంవాయిస్ : ఒంగోలు నగరపాలక సంస్థ నందు పట్టణ ప్రణాళిక విభాగంలో అసిస్టెంట్ సిటీ ప్రణాళిక అధికారి. ఆయన అవినీతి పాట సుమారుగా రు. 50కోట్లు వసూలు చేసినట్లు ఆ కార్యాలయం ముందు పనిచేస్తున్న ఉద్యోగులు చెప్పుకుంటున్నారు. గతంలో ఇక్కడ సుదీర్ఘకాలం పనిచేసి పదోన్నతి పొందిన తరువాత బదిలీపై వెళ్లాడు. 2019లో వై.యస్.ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత పాలకులు కార్పొరేటర్లు కలిసి ఒంగోలు నగరపాలక సంస్థకు తీసుకువచ్చారు. ఆ అధికారి ఒక ముఖ్య కార్పోరేటర్ అండదండలు ఉండడంతో ఆయన అవినీతికి అదుపు లేకుండా పోయింది. నగరంలో ఎక్కడ ఏ భవనం మొదలుపెట్టిన అక్కడకు టౌన్ ప్లానింగ్ విభాగం గద్దల్ల వాలిపోతారు. అది అక్రమమైన సక్రమమైన ఏదో ఒక కారణంతో భవనాలు నిర్మిస్తున్న వారి వద్ద నుంచి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు అని పైసలు గుంజడం వీరి ఆనవాయితీ. ఇలా చెప్పుకుంటూ పోతే మంగమూరు జంక్షన్ నుండి ఆశ్రమం వద్దకు మాస్టర్ ప్లాన్ ప్రకారం 120 అడుగుల రోడ్డు ఉండాలి. గాంధీనగర్ ప్రాంతంలో రోడ్డు ఇరు వైపులా చూసినా 60 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు ఆక్రమణ గురవుతున్న అధికారులు కళ్ళుండి కబోదల్లా చూస్తూ అందిన కాడికి దండుకుంటూ ఉన్నారు. రోడ్డు విస్తరణ కోసం గతంలో మార్కింగ్ చేసిన స్థలాలను సైతం దర్జాగా కట్టడాలు చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇటీవల నగరంలో అక్రమ కట్టడాలు అనధికార లేఔట్లు పుట్టగొడుగుల్లా పుట్టు కొస్తునయి. ఏ వార్డ్ చూసిన బహుళ అంతస్తుల నిర్మాణాలే ఒకటి అరతప్ప ఏ ఒక్కటి నిబంధనలకు లోబడి లేవు. అనధి కారికంగా చేసిన కట్టడాలను అధికారులు కూల్చడం లేదు. అలాంటి చర్యలు నగరంలో గత పది సంవత్సరములుగా ఎక్కడా లేవు. ఈ అక్రమ కట్టడాల 95 మందికి నోటీసులు ఇచ్చామని శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ స్వయంగా తెలిపారు. అంటే అక్రమ కట్టడాల మాటున అధికారులు కోట్ల రూపాయలు వసూలు చేశారని స్పష్టమవుతుంది. ఇప్పుడు అనధికార కట్టడాలకు లేఅవుట్లకు సంబంధించి 95 మంది నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన అనధికార కట్టడాలు 90 శాతం నిర్మాణాలు పూర్తయి నవే. అనధికార లేఔట్లలో కూడా మెజారిటీ స్థలాలు విక్రయించినవే ఇంత పెద్ద మొత్తంలో అక్రమాలు జరిగాయి అంటే అంత పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారాయి అనే విమర్శలు గట్టిగానే వినిపిస్తున్నాయి. అనధికార కట్టడాలకు ఫ్లోర్ కు ఇంత అని వసూలు చేస్తున్నారన్నది బహిరంగ రహస్యమే. బహుళ అంతస్తుల భవనాల్లో ఒక్కొ అనధికార ఫ్లోర్ కు లక్ష నుండి 3 లక్షల వరకు వసూళ్లు చేశారనే విమర్శ లేకపోలేదు. నేడు అసిస్టెంట్ సిటీ ప్లానరు పదవి విరమణ చేస్తున్నారు. అనధికార కట్టడాలు నిర్మించే వారు మాట్లాడుతూ మా పరిస్థితి ఏమిటి మా వద్ద లక్షల రూపా యలు వసూలు చేశారు. మాకు పర్మిషన్ ఇస్తామని హామీ ఇచ్చి నగదు బహుమతి పొందినారు. తరువాత నోటీసులు వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవడం జరుగుతుంది భవనం నిర్మాణ యాజ మాన్యం ఆవేదన వ్యక్తంచేశారు. పనులు గతంలో సక్రమాలు ఇప్పుడు అక్రమాలు ఎలా అవుతాయని కట్టడాలు చేసేటప్పుడు కళ్ళు మూసుకున్నారా నోట్ల కట్టలు మాటున వారి కళ్లు మూసుకు పోయాయా. అనే విమర్శలు వినిపిస్తున్నాయి. తిరువెంగళ పిల్లి వీధి 22వ డివిజన్ కిచ్చాయి బావి పార్క్ ను ఆక్రమించి గోడ కట్టిన చూసి చూ నట్లుండడం ఈ అధికారి ప్రత్యేకత. ఈ అవినీతి అనకొండ చేసిన అవినీతి అంతా ఇంతా కాదు అని జనం గుసగుసలాడుతున్నారు. విజిలెన్స్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన చేపట్టిన భవనం యాజమాన్యం దగ్గర లక్షల నగదు తీసుకొన్న అధికారుల మీద చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తా

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని విద్యా రంగం సమస్యలు అన్నింటిపై దృష్టి సారిస్తానని, వాటిని ఖచ్చితంగా పరిష్కరిస్తానని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హామీ ఇచ్చారు. విద్యార్థులుగా మీరంతా బాగా చదువుకోవాలని, మీ ఆలోచనలు ఉన్నతంగా ఉండాలని, పెద్దలను గౌరవించాలని ఎమ్మెల్యే సూచించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మృతి చిహ్నంగా ఆయన పేరు మీద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా ప్రవేశ పెట్టిన విద్యార్థి మిత్ర పథకం (స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ)ను ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల, కళాశాలలో మంగళవారం సాయంత్రం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ లాంఛనంగా ప్రారంభించారు. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి సూరిశెట్టి వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా సత్యప్రభ హాజరు అయ్యారు. విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్స్ ను పంపిణీ చేశారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఏర్పాటు చేసిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలోని విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రదర్శన నమూనాలను, ఎన్.ఎస్.ఎస్. విద్యార్థినిలు ప్రదర్శించిన విన్యాసాలను ఎమ్మెల్యే, ఆహూతులు తిలకించారు. బాల సైనికుల గౌరవ వందనాన్ని ఎమ్మెల్యే స్వీకరించారు. ఉపాధ్యాయ, అధ్యాపక బృందాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎటువంటి రాజకీయాలూ, ప్రలోభాలకు గురి కాకుండా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది నందుకు మిమ్మల్ని అందర్నీ అభినందిస్తున్నాను అన్నారు. ఏ స్వార్థం లేకుండా రోజూ పాఠశాలలకు వచ్చి తమ పిల్లలకన్న మిన్నగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులు కృషి చేస్తారు అన్నారు. తాము ఎన్ని ఇబ్బందులు పడినా, ఎన్ని కష్టాలు పడినా సరే తన విద్యార్థులు ఉన్నతంగా ఎదిగాక అన్నింటినీ మర్చిపోయి ఆనందించేది ఉపాధ్యాయులేనని ఎమ్మెల్యే గుర్తుచేశారు. మారుమూల శంఖవరం వంటి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం అంటే చదువు సరిగా రాదనే చిన్న అభిప్రాయం ఉంటుంది. కానీ మిమ్మల్ని అందర్నీ, మీ ప్రతిభనూ చూస్తుంటే చాలా ముచ్చటేసిందని ఎమ్మెల్యే తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మీ తల్లిదండ్రులు కష్టపడి బడికి పంపిస్తున్నారని, ఉపాధ్యాయులు మిమ్మల్ని ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారన్న అభిప్రాయంతో మీ ఆశయాలను, లక్ష్యాలను చేరుకోవాలని ఎమ్మెల్యే పిలుపును ఇచ్చారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు. చిన్నప్పుడు అమ్మ ఒడి పాఠాల కన్న, బడిలో అందించే పాఠాలే మన భవిష్యత్తును నిర్దేశిస్తాయని పేర్కొన్నారు. అనంతరం పూర్వపు తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ మాట్లాడారు. గత ప్రభుత్వం విధానాల వల్లనైతేనేమి, పాలకుల నిర్లక్ష్యం వల్లనైతనేమి రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం ఐపోయిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగంలో రాష్ట్రంలో పేరెన్నిక గన్న కస్తూరిబా విద్యా సంస్థలు, ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలు, కళాశాలలు రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో నడుస్తు న్నాయనీ, వీటిని ఎమ్మెల్యే సత్యప్రభ దత్తత తీసుకుని మరింత అభివృద్ధి చేయాలని సురేష్ కోరారు. అందుకు ఎమ్మెల్యే బదులిస్తు అందుకు ఖచ్చితంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సీపీఆర్ విధానాలపై పోలీసులకు డెమోల ద్వారా అవగాహన

సీపీఆర్ తో పునర్జన్మ ప్రసాదించవచ్చు
ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్

ఒంగోలు, విశ్వంవాయిస్ : అత్యవసర సమయంలో మనము అందించే సిపిఆర్ ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ సిపిఆర్ గురించిన అవగాహన పెంచుకోవాల్సిన అవసరముందని జిల్లా ఎస్పీ అన్నారు. ఒంగోలు టౌన్ లోని ఒంగోలు వన్ టౌన్, టు టౌన్, తాలూకా, ట్రాఫిక్, సీ. సీ. ఎస్. పోలీస్ స్టేషన్ ల మరియు ఆర్మడ్ రిజర్వు పోలీసు అధికారులు మరియు సిబ్బందికి మంగళవారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు కార్డియో పల్మనరీ రిసక్సిటేషన్ (సీపీఆర్) నిర్వహణ విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపిస్తూ అవగాహన కల్పించారు. ఎస్పీ మాట్లాడుతూ సీ. పి .ఆర్ .పై ప్రతి ఒక్కరికీ అవగాహన వచ్చినప్పుడే గుండె ఆగిపోయి జరిగే మరణాలను అత్యవసర సమయంలో ఈ సిపిఆర్ ద్వారా చాలా వరకు నియంత్రించవచ్చని తెలిపారు. ఎవరైనా ఆకస్మికంగా గుండె ఆగిపోయి కుప్పకూలిపోతే వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే లోపు సిపిఆర్ చేయాలని, సీపీఆర్ విధానం ద్వారా రక్త ప్రసరణ అందడం, నోటి ద్వారా ఆక్సీజన్ అందించడం వల్ల గుండె పని చేయడం ప్రారంభించి, ప్రమాదానికి గురైన వారిని రక్షించవచ్చని తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉండే

పోలీసులకు యాక్సిడెంట్ గురై లేదా నీళ్ళల్లో మునిగిపోయి గుండె ఆగిపోయిన వ్యక్తులు తారసపడే అవకాశం ఉన్నదందున, అన్నిస్థాయిలకు చెందిన పోలీసులు పూర్తిస్థాయిలో అవగాహన కల్గి ఉండుట వలన ఒక నిండు జీవితాన్నీ, కుటుంబాన్ని కాపాడగలిగిన వారమవుతామన్నారు. ఆపత్కాలంలో పోలీసులు తక్షణమే స్పందించి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు తమవంతు కృషి చేయాలన్నారు. హార్ట్ ఎటాక్ లక్షణాలు ఏ విధంగా ఉంటాయి, అకస్మాత్తుగా గుండె ఆగిపోయినప్పుడు పోలీసులు తక్షణమే స్పందించి సీ. పి. ఆర్. ఏ విధంగా చెయ్యాలో అన్న దానిపై జిల్లా పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, పిటిసి డాక్టర్ మానస మరియు ఆస్టర్ రమేష్ హాస్పిటల్ డాక్టర్ సుధాకర్ మరియు వారి సిబ్బంది డెమో ద్వారా అవగాహన కల్పించారు. గుండెపై ఒక క్రమ పద్ధతిలో ఒత్తిడి కలిగించేలా చేసే పద్ధతినే సీపీఆర్ అంటారని, గుండె ఆగిపోయిన వ్యక్తిని సమతలంగా నేలపై పడుకోబెట్టి ఛాతిపై రెండు చేతులు ఉంచి గట్టిగా పుష్ చేస్తూ ఒక నిమిషానికి 100 నుండి 120 కంప్రెషన్స్ వరకు చేయాలని, మధ్యలో ప్రతి 30 కంప్రెషన్స్ కు ఒకసారి కృత్రిమ శ్వాస నోటి ద్వారా అందించాలని, ఇలా సిపిఆర్ చెయ్యటం ద్వారా గుండె ఆగిపోయిన వ్యక్తికి అంబులెన్స్ వచ్చే వరకు లేక మెడికల్ హెల్ప్ అందేవరకు ప్రాణాలతో ఉండగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఎ. ఆర్. అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ కిషోర్ బాబు, ఎఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, సీఐలు, ఆర్ఐ లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

జనరిక్ షాప్

కేటాయింపుపై రచ్చ

ఆమోదించాలని టిడిపి పట్టు... వాయిదాకు వైసీపీ మొగ్గు

చేతులెత్తి ఓటింగ్... అంశం వాయిదా

మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ : మండపేట కలవ పువ్వు సెంటర్ లో వున్న మునిసిపల్ కాంప్లెక్స్ లో జనరిక్ మెడికల్ షాప్ కేటాయించే అంశం కౌన్సిల్ లో వివాదానికి దారి తీసింది. ఈ అంశాన్ని ఆమోదించాలని టిడిపి పక్షం పట్టు బట్టింది. వాయిదా వెయ్యాలని వైసీపీ పక్షం వాదించింది. దీనిపై వాదోప వాదాలు చోటుచేసుకున్నాయి. తొలుత ఈ అంశం చర్చ కు రాగా వైసిపి కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ దీనిపై అభ్యంతరం లేవదీశారు. గతం లో వున్న షాప్ నిర్వాహకులను ఎందుకు ఖాళీ చేయించారని మెప్మా టి ఎ అనంత లక్ష్మి ని ప్రశ్నించారు. డ్వాక్రా సంఘం తీర్మానం ద్వారా ఖాళీ చేయించారని వివరణ ఇచ్చారు.ఈ దశ లో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ గతం లో టిడిపి హయం లో ఇచ్చిన జనరిక్ షాప్ ను వైసిపి అధికారం లో రాగానే ఖాళీ చేయించారని గుర్తు చేశారు. ఇప్పుడు అదే విధానం లో సంఘం మార్పు కొరిందన్నారు. దీన్ని రాజకీయం చేయడం తగదని అన్నారు. ఈ దశలో వాయిదా కు వైసీపీ కౌన్సిలర్ లు పట్టు బట్టారు. మెజార్టీ వైసిపి కి వుందని ఇష్టం ఉంటె ఆమోదించాలని లేకుంటే తిరస్కరించాలని వాయిదా వేయొద్దని ఎమ్మెల్యే సూచించారు. దీనిపై చైర్ పర్సన్ పతీవాడ నూక దుర్గారాణి కౌన్సిల్ సభ్యులు ఓటింగ్ కు వెళ్ళాలని నిర్ణయించారు. చేతులెత్తి అభిప్రాయం చెప్పాలని ప్రకటించారు.దీంతో 17 మంది వైసిపి కౌన్సిలర్ లు చేతులెత్తి వాయిదా వేయాలని ఓటింగ్ చేశారు.దీనితో ఈ అంశాన్ని వాయిదా వేస్తున్నట్లు చైర్ పర్సన్ ప్రకటించారు. మిగిలిన అంశాలు కౌన్సిల్ ఆమోదించింది. మున్సిపల్ కాంప్లెక్స్ ల్లో పై అంతస్తులు అద్దె కు ఎవరు రావడం లేదనీ తక్కువ అద్దె కు కోడ్ చేశారనీ అర్ ఓ శాస్త్రి పేర్కొన్నారు. దీంతో అద్దె తగ్గించి తిరిగి వేలం నిర్వహించాలని కౌన్సిల్ తీర్మానం చేసింది. కేపి రోడ్ లో తొలగించిన మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఖాళీ స్థలం లో పార్కింగ్ ఏర్పాటు చేయాలని వైస్ ఛైర్మెన్ వేగుళ్ళ నారయ్య బాబు కోరారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్కడ వాణిజ్య భవనం నిర్మాణంకు గతంలో కౌన్సిల్ ఆమోదం చేసిందని ఆ తీర్మానాన్ని రద్దు చేసి, తిరిగి అక్కడ పార్కింగ్, మరుగు దొడ్ల నిర్మాణంకు తీర్మానం చేయాలని సూచించారు.

నన్ను రక్షించండి

నన్ను నా కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కాపాడాలి

ఓ మహిళ అచ్చుకురాలు ఆవేదన

కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ : అంబేద్కర్ కోనసీమ జిల్లా సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నారా లోకేష్ నాకు మీరే దిక్కు లేకుంటే మరణమే శరణ్యం అంటున్నా బ్రాహ్మణ మహిళ గతంలో కన్న కూతురిపై అగత్యానికి పాల్పడ్డ వ్యక్తులు ఇంటి పైకి వచ్చి ఫోక్సో కేసు ను కొట్టేయాలంటూ ఇంటిపై దాడికి దిగుతున్న దుండగులు పోలీసులు,అధికారులు కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైన కొత్తపేట మండలం మందపల్లి గ్రామం బ్రాహ్మణ మహిళ ఆవేదన. ఒంటరి మహిళ గా ఉండతంతో స్థానిక నాయకులు విచక్షణ రహితంగా ప్రవర్తిస్తున్న తీరు ఒంటరి మహిళ లను టార్గెట్ చేస్తూ వారికి ఉన్న ఆస్తుపాస్తులపై కన్నేస్తున్న స్థానిక నాయకులు ఇద్దరు ఆడపిల్లలతో జీవనం కొనసాగిస్తున్న ఆ మహిళను చిత్ర హింసలకు గురి చేస్తున్న స్థానిక నాయకులు గత కొన్నాళ్ల క్రిందట చిన్న అమ్మాయిపై అగత్యానికి పాల్పడిన నాయకులు మరల కుటుంబాన్ని హింసిస్తున్నారు. నాకు నా కుటుంబానికి ఆ నాయకులు నుండి ప్రాణహాని ఉన్నది.నాకు నేనుగా చనిపోవడం తప్ప నాకు వేరే మార్గం లేదు.నన్ను నా కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాపాడాలి అని మహిళ ఆవేదన.

చంటిబాబుకు ఎమ్మెల్సీ తోట పరామర్శ

రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్: ఇటీవల గుండెకు స్టంట్ వేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్ఆర్సిపి సీనియర్ నేత పడాల చంటిబాబును ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పరామర్శించారు. ఎమ్మెల్సీ తోట వెంట తేతల సుబ్బరామారెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు తమలంపూడి గంగాధరరెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ తేతల నవీన్ రెడ్డి, సీనియర్ నేత మంతెన అచ్యుతరామరాజు రాజు, సర్పంచ్ చంద్రమల్ల రామకృష్ణ, వి. సావరం ఉపసర్పంచ్ వెలగల సత్యనారాయణరెడ్డి, మండ హరినాధరెడ్డి, లాలం సూరిబాబు, మల్లిడి వెంకట రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

రాయితీతో మీ ఇంటిపై
సోలార్ రూఫ్ టాప్
నిర్మించుకోండి
విద్యుత్తు బిల్లు తగ్గించుకోండి
ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన
1912

రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : విద్యుత్ గృహ వినియోగదారులు ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం యొక్క ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని అందులో భాగంగా పోర్టల్‌లో వినియోగదారులు తమ పేర్లు నమోదు చేసుకో వాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపు నిచ్చారు. సోమవారం రాత్రి స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశం మందిరంలో కలెక్టర్ ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం కేవలం గృహ వినియోగదారుల కోసం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీతో వినియోగదారులు తమ ఇంటిపైనే సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవచ్చునన్నారు. ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని పేర్కొన్నారు. ఇంటి పై కప్పుపై కనీసం 10 చ.మీ. లేదా 100 చ.య స్థలంలో 1కిలో వాట్ పవర్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. విద్యుత్ శాఖ ఎస్ ఈ టీవీఎస్ ఎన్ మూర్తి, మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద గృహాల పైకప్పులపై సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తుందన్నారు. ఒక కిలో వాట్ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు వలన 120 యూనిట్లు ఉత్పత్తి అవుతుందని, ప్రస్తుతం వినియోగదారుడు చెల్లిస్తున్న బిల్లు రఉ. 1000 రూపాయలతో పోలిస్తే సోలార్ ప్యానల్ ఏర్పాటు తర్వాత బిల్లు రు. 338 /- లు మాత్రమే వస్తుందని ఏడాదికి సుమారు రు. 8000 రూపాయలు వినియోగదారుడికి హాజరవుతుందని ఆయన చెప్పారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ యోజన పథకం కింద రు. 30 వేల రూపాయలు రాయితీని కూడా అందిస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా వినియోగిదారునికి 2 కిలో వాట్స్, 3 కిలో వాట్స్ వరకు రాయితీ అందించడం జరుగుతుందని తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు కోసం, విద్యుత్ సమస్యల పరిష్కారం మరియు ఇతర సమస్యల నివృత్తి కొరకు 1912 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చుని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డిఆర్ఓ ఇంచార్జీ జేసి జి . నరసింహులు, ఆర్డిఓ ఏ. చరిత్ర వర్షిని, డిఎఓ ఎస్. మాధవరావు, ఏపీ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్ ఈ.. టీవీఎస్ ఎన్ మూర్తి,రాజమహేంద్రవరం ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఆపరేషన్ ఇంజనీర్ నక్కపల్లి శామ్యూల్ తదితరుల పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ ఏజెంట్లను

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

అసోసియేషన్ సభ్యులు వినతి... సభ్యులను అభినందించిన పలువురు ప్రముఖులు

రాజమండ్రి అర్బన్, రూరల్ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్: రియల్ ఎస్టేట్ వ్యాపారం రంగం పై ఆధారపడి జీవిస్తున్న ఏజెంట్లు ను ప్రభుత్వం ఆదుకోవాలని రాజమండ్రి అర్బన్ అండ్ రూరల్ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవం అద్యక్షుడు కడలి వెంకటేశ్వరరావు, అధ్యక్షులు బేతాళ గణేష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాం ప్రసాద్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు బుద్దాల కుమార్ లు పేర్కొన్నారు. మంగళవారం రాజమహేంద్రవరం, వై జంక్షన్ లోని ఆన్ రోటరీ హాల్లో రాజమండ్రి అర్బన్ అండ్ రూరల్ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ రాజమండ్రి అర్బన్ అండ్ రూరల్ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుచేసి రెండు సంవత్సరాలు కాలం పూర్తి అయ్యిందని తెలిపారు కమిటీ చేసే విధానంలో భాగంగా నూతన కార్యవర్గం ఎన్నిక జరుగుతుంది అని తెలిపారు రాజమండ్రిలో వేలాది కుటుంబాలు రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడి జీవిస్తున్నాయని పేర్కొన్నారు భవనాలు స్థలాలు అమ్మకాల సమయంలో ఏజెంట్లకు కమిషన్లో ఎగ్గొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఏజెంట్లుగా పనిచేస్తున్న వారి సమస్యలు పరిష్కరించుకునేందుకు అసోసియేషన్ గా ఏర్పాటు చేసినట్లు వివరించారు. రియల్ ఎస్టేట్ రంగంలో చాలామంది యువకులు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక రియల్ ఎస్టేట్ రంగం పై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. రియల్ ఎస్టేట్ రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. రాజమండ్రి కేంద్రంగా పనిచేస్తున్న రియల్ రాజమండ్రి అర్బన్ అండ్ రూరల్ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ను భలే పెద్దలు చేసింది రాజానగరం రాజమండ్రి రూరల్ అర్బన్ కొవ్వూరు నియోజవర్గాలని కలిపి అసోసియేషన్ ను విస్తరింప చేస్తామని అన్నారు. రాజమండ్రి అర్బన్ అండ్ రూరల్ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రకటన చేశారు. గౌరవ అధ్యక్షులు కడలి వెంకటేశ్వరరావు, అధ్యక్షులు బేతాళ గణేష్ కుమార్, చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు బుద్దాల కుమార్, ప్రధాన కార్యదర్శి కోడూరు రాజేష్ , కోంద్రోతు ప్రవీణ్, ట్రెజరర్ పిల్లి శ్రీనివాస్, నక్క సూర్యనారాయణ, ఎస్ వి ఎస్ బాలు, బత్తుల దుర్గాప్రసాద్, సెక్రెటరీ వేణుగోపాల్, వట్టికూటి కృష్ణవేణి, పిన్ని రెడ్డి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ అట్టాడి శ్రీనివాస్, ఆకుల దుర్గ కుమార్, షేక్ బాదుషా, కొత్తగుండ వీరభద్రరావు,కోనురి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చొక్కాకుల శ్రీనివాస్, పోలిపల్లి చక్రవర్తి ,శ్రీనివాస్ వరద సాయి, సిహెచ్ రాజు, వేమన చిన్న, ఇమ్మంది కన్నారావు, మీసాల గోవింద్ రావు, మావూరి సుబ్రహ్మణ్యం, తదితరులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఆగస్టు 25న ది జాంపేట కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికలు

ఆగస్టు 9న ఎన్నికల షెడ్యూల్ విడుదల : కలెక్టర్ పి. ప్రశాంతి వెల్లడి

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.
జాంపేట రాజమండ్రి

రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క పాలకవర్గం ఎన్నికలు ఆగస్టు 25న జరుపుటకు ఎన్నికల నోటిఫికేషన్ ఆగస్టు 9న విడుదల చేయనున్నట్లు కలెక్టరు పి. ప్రశాంతి తెలిపారు. ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల నిర్వహణా విషయంలో షెడ్యూల్ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ పి. ప్రశాంతి మంగళవారం కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, జాంపేట కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ఎన్నికలలో భాగంగా ఓటు వేసేందుకు గుర్తించే ప్రదేశాలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగు కేంద్రాల ఏర్పాటు ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎలక్షన్ ఆధారటి పి. ప్రశాంతి స్పష్టం చేశారు. బ్యాంకు నియమాలను అనుసరించి జూన్ 8 వ తేదీ నాటికీ , అంతకు ముందు బ్యాంకు నందు చేరిన సభ్యులు ఓటు వేయుటకు అర్హులు అని తెలిపారు. జూలై 8వ తేది నాటికి వాయిదా మీరిన బకాయిదారులు (ఎన్ పీ ఎ) ఓటు వేయుటకు అనర్హులు అని తెలియ చేసారు. సంబంధిత జాబితా బ్యాంకు బ్రాంచిల యందు ప్రదర్శించడం జరిగిందన్నారు. జాంపేట మెయిన్ , మోరంపూడి, ధవళేశ్వరం, సీతంపేట, అనపర్తి, పెద్దా పురం, కాకినాడ, గోకవరం, ఏలూరు, కొవ్వూరు నందు ప్రాథమిక ఓటర్ల జాబితా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అందుకనుగుణంగా ఆగస్టు 2 వ తేదీన ప్రాథమిక ఓటర్ల జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు వారు జారీచేసిన గుర్తింపు కార్డు మరియు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం వారు జారీచేసిన ఏదైనా ఒక ఫోటో గుర్తింపు కార్డు విధిగా తీసుకువచ్చి ఎన్నికలు జరిగే రోజు తమ ఓటు హక్కును వినియోగించు కోవచ్చును. బ్యాంకు యొక్క ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరి అని పేర్కొన్నారు.

జే సి యు బి ఎన్నికల ప్రక్రియ లో ముఖ్య తేదీలు : 2024 ఆగస్టు 9 ఎన్నికల నోటిస్ జారీ, ఓటర్లు జాబితా విడుదల. ఆగస్టు 26 ఉదయం 11 నుంచి సాయంత్రం 5 నామినేషన్లు స్వీకరణ, అనంతరం పోటీలో నిలిచే అభ్యర్థుల జాబితా ప్రకటన. ఆగస్టు 17న నామినేషన్లు స్క్రూటినీ, అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటన. ఆగస్టు 18 న ఉదయం 11 నుంచి 5 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు , అనంతరం పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితా ప్రకటన , గుర్తుల కేటాయింపు ఏకగ్రీవం అయిన అభ్యర్థుల వివరాలు ప్రకటన. ఆగస్టు 25 ఉదయం 8 నుంచి సా.4 గంటల వరకు పోలింగ్. ఆగస్టు 26 న ఉదయం 8.00 నుంచి ఓట్ల లెక్కింపు, అనంతరం ఫలితాలు ప్రకటన. ఆగస్టు 27 ఉదయం 8 నుంచి ఖాళీగా ఉన్న కో ఆప్షన్ సభ్యులు భర్తీ ప్రక్రియ. ఈ సమావేశంలో డిఆర్వో జి. నరసింహులు, ది.జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కార్యదర్శి ,ముఖ్యకార్యనిర్వహణాధికారి మద్దాల విజయ ప్రతాప్ ,డిసివో డి. శ్రీరాములు నాయుడు, ఎన్నికల అధికారి ఎమ్. జనార్ధన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు

మొదటి రోజే పూర్తి చేయాలి

అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ ప్రతినిధి

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ ప్రక్రియను పక్కా కార్యాచరణ ప్రణాళికలతో సాధ్యమైనంత వరకు మొదటి రోజునే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఎంపీడీవోలను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ సన్నద్ధత అంశాలపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని చక్కటి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి ఆగస్టు ఒకటో తేదీనే పెన్షన్లు నూటికి నూరు శాతం పంపిణీ చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 28 కేటగిరీలలో 2,43,402 మందికి గాను రూ 101 కోట్ల 30 లక్షల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ఇంటింటికి పంపిణీ కి ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు ఆగష్టు 2024 నెల పెన్షన్ పంపిణి ప్రక్రియను ఆగస్టు 1 వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ప్రారం భించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైతే రెండో రోజు పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. ముందస్తుగా ఆగస్ట్ 1 తేదీ పెన్షన్ పంపిణీపై అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం, సామాజిక మాధ్యమాల ద్వారా గావించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 4,258 మంది సిబ్బంది ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేస్తారన్నారు. పెన్షన్ పంపిణీ చేసే సిబ్బందికి పెన్షన్ దారులను మ్యాప్ చేయ డం జరిగిందన్నారు. చెల్లించని పింఛన్లన్నింటికీ చెల్లించకపోవడానికి గల కారణాలు సంక్షేమ సహాయకులు ఆన్లైన్ నందు తప్పని సరిగా పొందుపరచాలన్నారు. గతంలో నియమించిన సిబ్బందినే కాకుండా అవసరమైన చోట అదనపు సిబ్బందిని నియ మించుకోవాలన్నారు ఫింఛనుల లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా ఫింఛను బట్వాడా పింఛన్ పంపిణీ ధ్రువపత్రం ప్రతి ఒక్క లాబ్ధిదారునికి అంద జేయాలన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వి శివశంకర్ ప్రసాద్ ఎల్ డి ఎం వర్మ తదితరులు పాల్గొన్నారు.

లాంఛనంగా ప్రారంభించిన

సప్తాహ్ శుభదిన్ కార్యక్రమం

రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్: మండల కేంద్రమైన రాయవరంలోని శ్రీ రామయ్య జడ్పి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో ఎంఈవోలు పి. రామలక్ష్మణ మూర్తి, వై. సూర్య నారాయణలు సప్తాహ్ శుభదిన్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వి.శాంతి సునీత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవోలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు శిక్షా సప్తాహ్ శుభదిన్ దాతల సౌజన్యంతో నిర్వహిం చామన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనములో అందించే పదార్థాలే కాకుండా, దాతల వితరణతో స్వీట్లు, అరటి పళ్ళు, పెరుగు భోజనంలో అదనంగా అందించామన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా భోజనం ఆరగించారు. ఈ కార్యక్రమం దాతలు పోతం శెట్టి శ్రీనివాసరెడ్డి, మల్లిపూడి సత్యనారాయణ (చిన్న), వల్లూరి శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు లచ్చిరెడ్డి వెంకట రమణ, గుంటూరు అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ పక్వాడ మరియు క్లీన్ అండ్ గ్రీన్ లో పాల్గొన్న ఆదిత్య వాలంటీర్లు

– బాల్యం నుండే విద్యార్థిని,విద్యార్థులకు కష్టం సుఖం తెలిసేలా పెంచాలి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వందమందికి పైచిలుకు వాలంటీర్లు మరియు ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ కి చెందిన డాక్టర్ గోలి రామారావు, కే సుధాకర్ పట్నాయక్, పి.వి.యస్. కృష్ణారావు, చందనరాజు, శశికుమార్ ,ర్యాన్ బాక్స్ సత్యనారాయణ ఇంజనీర్ మూర్తి, ఆజాద్ రాజ్, బిజెపి లీడర్, మాజీ కార్పొరేటర్ కురగంటి సతీష్, టీచర్స్ అసోసియేషన్ నుండి బాబ్జి , ఆదిత్య కంప్యూటర్ ఉపన్యాసకులు పోలుకొండ సాయి, ఎన్.ఎస్.ఎస్ .ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరరావు డాక్టర్ బి హెచ్.వి రమాదేవి,కె .మహేశ్వరి తదితరులు ఆదివారం స్వచ్ఛభారత్ పక్వాడ మరియు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ జి. వి. ఎస్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నూ, రాజమండ్రి ఆదిత్య సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాలంటీర్లు దేవిచౌక్ లోని సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ ఎదురుగా నున్న పశువుల వైద్యశాలలో ఆదిత్య వాలంటీర్లు ,ప్లాస్టిక్ కవర్లు ఏరి,వ్యర్థ పదార్థాలను తొలగించి, ప్రాంగణాన్నంత శుభ్రపరచి,ఎఫ్, ఎస్ ,ఎస్ వారు ఏర్పాటు చేసిన 12 అడుగుల 20 మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సౌత్ జోన్ డిఎస్పి ఎం .అంబికాప్రసాద్ మాట్లాడుతూ ఇంత అత్యధిక సంఖ్యలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆదిత్య కళాశాల నుండి పాల్గొనడం తనకు సంతోషంగా ఉందని, బాల్యం నుండే విద్యార్థిని విద్యార్థులకు కష్టం సుఖం తెలిసేలాగా పెంచాలని, ముందు సైకిల్ మీద ప్రయాణిస్తే సైకిల్ మీద నుండి పడినప్పుడు దెబ్బలు అనుభవంతో బండి కొనిచ్చిన జాగ్రత్తగా నడిపే శక్తి వస్తుందని, యువతను సాంస్కృతిక , ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లోనే గాక, ఇస్కాన్ రోటరీ వంటి అంతర్జాతీయ సంస్థలు పెట్టిన పోటీలలో సైతం అత్యధిక బహుమతులు ఆదిత్య సంస్థల కైవసం చేసుకోవడం అని తెలియజేశారు. అన్నిరంగాలలో ముందున్న ఆదిత్య విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఆదిత్య డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ తాను బాల్య నుండి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ గా ఉన్నానని 20 ఏళ్లు సి.జి.టి.ఎం. కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి,(రిమోట్ ఏరియాలలో) అభివృద్ధి చెందిన ఊళ్ళని దత్తత తీసుకుని తమ వాలంటీర్ల తో క్యాంపులు నిర్వహించి సేవ చేయించానని, తనకు ఎన్.ఎస్.ఎస్. అంటే ప్రాణమని ఇప్పుడు ఆ సంప్రదాయాన్ని తన శిష్యుడు డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరరావు చైనా వరకు వెళ్లారని ఇందిరాగాంధీ పురస్కారం కూడా పొందారని,ఎన్ఎస్ఎస్ ను అత్యున్నత శిఖరాలకు తీసుకువెళ్లారని, ఆయన ఆధ్వర్యంలో డాక్టర్ బి హెచ్. వి .రమాదేవి , కె.మహేశ్వరి చేస్తున్నారని తెలియజేశారు. ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం చేస్తున్న ఆదిత్య ఎన్ఎస్ఎస్ టీమును ప్రిన్సిపాల్ సి.హెచ్ ఫణికుమార్ ఎస్ .కె. ఎన్ రెహమాన్లు అభినందించారు.

గోకవరం లక్ష్మీ గణపతి కార్మిక సంఘం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు సమస్యలపై వినతి

జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్

స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గోకవరం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘూజింగం సత్తిబాబు, గోకవరంటౌన్ టిడిపి అధ్యక్షులు పోసిన ప్రసాద్ ఆధ్వర్యంలో గోకవరం శ్రీ లక్ష్మీ గణపతి కార్మిక సంఘం అధ్యక్షులు గండేపల్లి కొండలరావు సంఘ సభ్యులు జుట్టా పద్మారావు, మచ్చ లక్ష్మీనరసింహ, మంగం సురేష్, తోట ఏసు తదితరులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలిసి శుభాకాంక్షలు తెలియజే సి తమ సమస్యలు విన్నవించుకున్నారు. ముఖ్యంగా తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని జట్టు సంఘం వారికి ఇన్సూరెన్స్ కూడా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోర్ర రాజేష్ శ్రీ లక్ష్మీ గణపతి జట్టు సభ్యులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు పునరావాసం ప్యాకేజీ అందించాలి

- వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి
- జె.కె.సి ట్రస్టు ఫౌండర్ , ఆయుర్వేదిక్ వైద్యులు జమాల్ ఖాన్

ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ : గత రెండు వారాల నుంచి ఎడతెరపి లేకుండా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వచ్చిన గోదావరి వరదల వల్ల విలీన మండలాల్లో సుమారుగా 170 గ్రామాలు జల సమాధి అయ్యాయని జె.కె.సి ట్రస్టు ఫౌండర్ , ఆయుర్వేదిక్ వైద్యులు జమాల్ ఖాన్ పేర్కొన్నారు. జె.కె.సి ట్రస్టు ద్వారా ముంపునకు గురైన గ్రామాల్లో ఆయన పర్యటించి వరద బాధితులకు సహాయక కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో వరద బాధితులు జమాల్ ఖాన్ కు స్థానికంగా ఉన్న అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కాగా ప్రతి ఏటా వచ్చే ఈ గోదావరి వరదల వల్ల సర్వం కోల్పోతున్నామని వరద బాధితులు జమాల్ ఖాన్ ఎదుట అవేదన వ్యక్తం చేశారు. దాంతో విలీన మండలాల్లో నిర్వాసితులకు ప్రభుత్వం మెరుగైన ప్యాకేజీ పునరావాసం కల్పించాలని జమాల్ ఖాన్ పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వం నిర్వాసితులను గాలికి వదిలేసిందని ఆయన దుయ్యబట్టారు. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విలీన మండలాల్లోని పోలవరం నిర్వాసితులకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

యా ఆసుపత్రి ఆయుష్ వైద్యులకు ఘన సన్మానం

భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ : భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఆయుష్ డిస్పెన్సరీలో వైద్యాధికారులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జె.రాకేష్ , డా.సుధాకర్ లకు బదిలీ కావడంతో తోటి ఉద్యోగులు వారిరువురిని శాలువా కప్పి మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయుష్ వైద్యులు డాక్టర్ జీజుల రాకేష్ మాట్లాడుతూ బదిలీ అనేది ప్రతి ఉద్యోగికి అనివార్యమని , ఏరియా ఆసుపత్రిలో తనకు సహకరించిన తోటి ఆయుష్ మెడికల్ ఆఫీసర్ కు , ఆయుర్వేద ఫార్మసిస్టుకు , సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి హెూమియో వైద్యాధికారి డా.బి.వెంకటేశ్వరరావు , ఫార్మాసిస్ట్ జి. వీరయ్య , వైద్య సిబ్బంది బి.విజయ్ కుమార్ , బి.రత్నావళి , ఎండి.మహబూబ్ అలీ , బి.ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు ఒకటినే 99శాతం పెన్షన్లన్నీ పంపిణీ చేయాలి

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్

1న ఆగస్టు 2024న పెన్షన్ల పంపిణీకి సంబంధించి సీఈఓ , సెర్ప్ సూచనలు. పింఛన్ల పంపిణీని 1న ఆగస్టు 2024న పింఛను పంపిణీ కోసం నియమించబడిన అందరు సిబ్బంది ఉదయం 6.00 గంటలకుపంపిణీ ప్రారంభిస్తారు.మొదటి రోజే 99% పంపిణీ పూర్తి కావాలి. సాంకేతిక సమస్యలు తలెత్తితే రెండో రోజు పంపిణీ చేయాల్సి ఉంటుంది. పంపిణీ సమయము పొడిగింపు ఇవ్వబడదు.మొదటి రెండు రోజుల పెన్షన్ పంపిణీపై అన్ని గ్రామాల్లో ప్రెస్ సోషల్ మీడియా, బీట్ ఆఫ్ టామ్ టామ్, బహిరంగ ప్రదేశాల్లో ఆడియో రికార్డింగ్ ప్లే చేయడం మరియు వాట్సాప్ ద్వారా విస్తృత ప్రచారం చేయాలి. ఈ సమాచారం ప్రతి పించనుదారునికి చేరాలి. 90 కంటే ఎక్కువ మంది పింఛనుదారులు ఒకే సిబ్బంది కి మ్యాప్ చేయబడిన చోట, అటువంటి మ్యాపింగ్ మొత్తం తగ్గించాలి (91 నుండి 100 పింఛనుదారులు: 86 మంది సిబ్బంది %ట% 100 కంటే ఎక్కువ మంది పెన్షనర్లు: 12 మంది సిబ్బంది). ఈ రీ- మ్యాపింగ్ ప్రక్రియ 27.07.2024 నాటికి పూర్తి కావాలి.సెక్రటేరియట్ వారీగా పెన్షన్ మొత్తాలు ఇప్పటికే అన్ని ఎంపీడీఓ లు కమీషనర్లకు పంపబడ్డాయి. ఈ మొత్తాలు 31.07.2024న సెక్రటేరియట్ బ్యాంక్ ఖాతాలకు జమ చేయబడతాయి. అన్ని పీఎస్ స / డబ్ల్యూ ఏ ఎస్ లకు వారి బ్యాంక్ మేనేజర్లకు నగదు ఆవశ్యక లేఖను ముందుగానే అందించమని తెలియజేయండి.31.07.2024న మొత్తాన్ని విత్ డ్రా చేయండి.2వ తేదీన చెల్లింపు పూర్తయిన తర్వాత, చెల్లించని మొత్తాన్ని రెండు రోజుల్లోపు సెర్ప్ కి తిరిగి చెల్లించాలి.చెల్లించని పింఛన్లన్నింటికీ చెల్లించని కారణాలు సంక్షేమ సహాయకులు 5వ తేదీన లేదా అంతకు ముందు ఆన్లైన్ నందు తప్పనిసరిగా పొందుపరచాలి.ఎంపీడీఓ లు %ట% కమీషనర్లు మీ సెక్రటేరియట్లలో ప్రతి గంట ప్రాతిపదికన పంపిణి పర్యవేక్షించాలి మరియు మొదటి రోజు పంపిణి పూర్తి చేసేలా చూసుకోవాలి...

ఏ.పీ.ఏం.పి.ఏ.జిల్లా కన్వీనర్ రాయవరపు ప్రభాకర్

- కో -కన్వీనర్లుగా బి. సుకుమార్,-మొల్లి శ్రీనివాస్ యాదవ్ లు.

కాకినాడసిటీ : విశ్వం వాయిస్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ.పీ.ఏం.పి. ఏ.)కాకినాడ జిల్లా కన్వీనర్ గా రాయవరపు ప్రభాకర రావు, కో కన్వీనర్లుగా బి సుకుమార్, మొల్లి శ్రీనివాస్ యాదవ్ లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ ప్రకటించారు. మంగళవారం స్థానిక ఆర్ %ఌ% బి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వీర్ల శ్రీరామ్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ పనిచేస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులు వృత్తి పరంగానే కాక జర్నలిస్ట్ లకు ఉన్న సంక్షేమ పథకాలు కూడా కోల్పోయి ఇబ్బంది పడ్డారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే జర్నలిస్టు సంక్షేమంపై రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి, నూతన సమాచార కమిషనర్ కు వినతిపత్రాలు సమర్పించామన్నారు.అందులో భాగంగా జర్నలిస్టుల హెల్త్ కార్డు పునరుద్ధరణ జరిగిందని అందుకు సమాచార, ఆరోగ్య శాఖ మంత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడియేషన్ పరంగా గత ప్రభుత్వం విధించిన నిబంధనలను సరళీకరించాలని, వర్కింగ్ జర్నలిస్టు అందరికీ అక్రిడిటేషన్ మంజూరు చేయాలని,జర్నలిస్టు హెల్త్ కార్డు పరిమితి 5 లక్షలకు పెంచాలని, తక్షణమే జర్నలిస్టుల 10 లక్షల భీమా సౌకర్యాన్ని 20 లక్షలకు పెంచి పునరుద్ధరించాలని ఆయన డిమాండు చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిస్వార్థంగా సేవలను అందిస్తూ చనిపోయిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు, 20 సంవత్సరాలు జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వహిస్తున్న జర్నలిస్టులందరికీ పలు రాష్ట్రాలలో అమల్లో ఉన్న విధంగా నెలకి రూ.10,000 గౌరవ పెన్షన్ స్కీమును అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇంటి స్థలం,ఇళ్ల నిర్మాణంకు ప్రభుత్వం సానుకూలంగా జీవో ఇవ్వాలని ఆయన కోరారు. ఏపీ.ఏం.పి. ఏ.కాకినాడ జిల్లాకన్వీనర్ గా నియమితులైన రాయవరపు ప్రభాకర్ నేతృత్వంలో కో ు కన్వీనర్ లు బి.సుకుమార్,శ్రీనివాస్ యాదవ్ లు కాకినాడ జిల్లాలో సభ్యత్వం పూర్తి చేసుకుని ఏపీ.ఏంపి. ఏ.రాష్ట్ర నాయకులు బి.రమేష్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సోని,దేవు మహేశ్వర రావు,కె వి వి. సుబ్బారావు,మద్రా చిట్టిబాబు, గణేష్,తదితరులు పాల్గొన్నారు

స్నేహం ఒక అపురూపమైన బంధం

కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్: బంధం అనుబంధాల మేలు కలయిక స్నేహమని ఇది ఒక అపురూపమైన అనుబంధమని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ స్నేహ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998 నుండి అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. తరాలు మారినా కాలంలో ఎన్ని మార్పులు వచ్చినా కడదాకా నిలిచేది స్నేహమేనని అన్నారు. స్నేహితుల సాంగత్యంలో మనకు కలిగే సంతోషం, ఆనందం జీవితాంతం ఉంటాయని అన్నారు. స్నేహానికి జాతి, కుల, మత, ప్రాంతీయ, భాషా బేధాలు, స్త్రీ పురుషులు, చిన్న పెద్ద తేడాలు ఉండవని అన్నారు. దేశాల మధ్య స్నేహ సంబంధాలు ఉంటే సమాజానికి సుగంధమేనని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, రాజా, ఇ%శీ%దుగల ప్రసాద్ నాయుడు, ఓం నమశ్శివాయ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి -బత్తుల.

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి “ప్రజావాణి” ఎంతగానో దోహదపడుతుందని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. నేడు (బుధవారం) కోరుకొండ ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారుల సమక్షంలో ప్రజావాణి నిర్వహిస్తున్నమని మండలంలోని ప్రజలు ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొచ్చి సత్వరమే పరిష్కరించుకోవాలన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటివంట వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బత్తుల పిలుపు ఇచ్చారు.

అంగన్ వాడి సెంటర్లో బాలల హక్కులు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన కొండేపూడి అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కె పెద్దలక్ష్మి ఆధ్వర్యంలో బాలల హక్కులు బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రతి గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ తోడ్పాటును అందించాలని సమాజంలో బాలికలకు, మహిళలకు, రక్షణ కరువైందని లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయని పెద్ద లక్ష్మి అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే వెంటనే పంచాయతీ కార్యదర్శికి గాని రెవెన్యూ అధికారులకు గాని, అంగన్వాడి కార్యకర్తకు గాని తెలియజేయాలని కోరారు. బాల్య వివాహాలను అరికట్టడం మన బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కె పెద్దలక్ష్మి, హై స్కూల్ హెచ్ఎం ఎస్ ఉషారాణి,అంగన్వాడీ టీచర్లు సుభాషిని, సునీత, ఎలిసబెత్ రాణి, శాంతి, ధనలక్ష్మి, ఏఎన్ఎం లు కృష్ణ వేణి,ఎన్. వరలక్ష్మీ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళలలో హైందవ చైతన్యమే లక్ష్యం- కంబాల

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: మహిళలలో హైందవ చైతన్యమే లక్ష్యంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సమితి పనిచేస్తుందని అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ హిందువులలో హైందవ చైతన్యాన్ని తీసుకురావడానికి తమ సంస్థ అహర్నిశలు పనిచేస్తుందన్నారు. మహిళలు ఎంతో ప్రతిష్టాత్మకంగా అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం ఆచరిస్తారని, వారికి చేదోడువాదోడుగా వారిలో మరింత భక్తి భావాన్ని పెంపొందించడానికి బంగారు వరలక్ష్మి కానుక -2 కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నెల 26వ తేదీ నుండి 29వ తేదీవరకు నాలుగు రోజులపాటు కోరుకొండ హరే రామ నగర్ లో నిర్వహించిన రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో మండలం నుండి సుమారు రెండు వేల మంది మహిళలు తమ పేర్లు నమోదు చేయించుకున్నారన్నారు.31వ తేదీ బుధవారం కోరుకొండ సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మండపంలో అందరి సమక్షంలో డ్రా తీస్తామన్నారు. విజేతలకు గ్రామ బంగారం వరలక్ష్మీ రూపులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా విచ్చేసి, పేర్లు నమోదు చేయించుకున్న చీటీ తీసుకురావాల న్నారు. గత ఏడాది నుండి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సమితి ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు స్వచ్ఛంద కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తున్నామన్నారు.

హైస్కూల్ విద్యార్థులతో కలిసి సహపంక్తి

భోజనం చేసిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ...

కరప : విశ్వం వాయిస్ న్యూస్ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు జాతీయ విద్యా విధానం 4వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో భాగంగా నేడు కరప మండలం పెద్దాపురప్పాడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంకార్యక్రమం నిర్వహించిన (సహపంక్తి) భోజన కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలతో సరదాగా ముచ్చటించి వారి సమస్య ల పై అరా తీశారు... అనంతరం పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు..ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే పంతం నానాజీ ని గజ మాలతో సత్కరించి అలాగే పాఠశాల పిల్లలు నానాజీ కి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల ఉన్నటువంటి జనసేన బిజెపి తెలుగుదేశం ఉమ్మడినాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

గంజాయి , ర్యాగింగ్ తదితర అంశాలపై విద్యార్థుల కు అవగాహన సదస్సు

రంపచోడవరం (విశ్వం వాయిస్ న్యూస్ ప్రతినిధి) : అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దర్ మరియు రంపచోడవరం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు 30-07-2024 వ తేదీన రంపచోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ వాసా వెంకటేశ్వర రావు రంపచోడవరం మరియూ సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ లు బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో విద్యార్థుల కు అక్రమ గంజాయి రవాణా తదితర ముఖ్యమైన అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భం గా విద్యార్థుల ను ఉద్దేశించి సీఐ వెంకటేశ్వరావు మాట్లాడుతూ గంజాయి వాటి దుష్పరిణామాలు. రోడ్డు భద్రతా మరియు నియమాలు. ర్యాగింగ్ మరియు దుష్పరిణామాలు. నూతన చట్టాలు మరియు అవగాహన. తదితర అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. మైదాన ప్రాంతం నుండి కొంతమంది గంజాయి స్మగ్లర్స్ వచ్చి ఇక్కడ వున్న అమాయక గిరిజన యువకులకు అధిక డబ్బులు ఇస్తామని ఆశచూపి గంజాయి రవాణా చేయుటకు ఉపయోగించుకుంటున్నారని పోలీస్ రైడ్ లో అమాయక గిరిజనులు గంజాయి కేసులకు బలవుతున్నారని కావున చదువుకునే విద్యార్థులు ఈ విషయాన్ని అర్థం చేసుకుని మరియు వారి వారి గ్రామాలలో కూడా సామాజిక బాధ్యత దృష్ట్యా అవగాహనకల్పించవలసిందిగా కోరుతూ ఎట్టి పరిస్థితుల్లోనైనా అటువంటి చెడుదారులు ఎంచుకోవద్దని, దానివలన మీ జీవితాలు పాడవుతాయాని అన్నారు 18 సంవత్సరాలు దాటేవరకు బైక్ డ్రైవింగ్ చేయకూడదని, ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే బైక్ డ్రైవ్ చేయాలని కొత్తగా వచ్చిన చట్టం ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా బైక్ నడిపితే ఫైన్, మైనర్లకు బైక్ ఇచ్చినట్లయితే బైక్ ఓనర్ కూడా భాధ్యత వహించాలని తెలియజేసారు. ర్యాగింగ్ వంటి అంశాలకు గిరిజన విద్యార్థులు దూరంగా ఉంటూ అన్నదమ్ముల వలె మెలగాలి అని ఆయన కోరారు. చివరిగా అందరు విద్యార్థులు బాగా చదివి మంచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయనఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ మరియూ సిబ్బంధీ , కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

SAY
NO
TO GANJA
MPACHODAVARAM-PS
POLICE

శ్రీచక్ర సహిత శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్న బత్తుల దంపతులు

రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:

రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కొంతమూరు గ్రామంలో గల షణ్ముఖపీఠం శ్రీచక్ర సహిత శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య సన్నిధిలో అంగరంగా వైభవంగా జరుగుతున్న ఆది కృత్తికా ఉత్సవాలలో భాగంగా నేడు కృత్తికా నక్షత్ర మాస కల్యాణంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు ఇరువురు పాల్గొని స్వామి వారిని దర్శించి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.అనంతరం కమిటీ సభ్యులు బత్తుల దంపతులను శాలువాలతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఎ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

తూర్పుగోదావరి జిల్లా సప్లయి కంపెనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:తూర్పుగోదావరి జిల్లా సప్లయి కంపెనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం స్థానిక జవహర్లాల్ నెహ్రూ రోడ్ లో గల ఆంధ్ర కేసరి డిగ్రీ కాలేజ్ కాలేజ్ ప్రక్కన రోటరీ హాల్ నందు జరిగినది.ఈ కార్యక్రమానికి రాజమండ్రి సప్లయి కంపెనీ అధ్యక్షులు ఎస్టిఆర్ వల్లి అధ్యక్షత వహించి,ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు.తూర్పు గోదావరి జిల్లా లో పలు మండలాల నుండి వివిధ సప్లయి కంపెనీ అధినేతలు ఈప్రక్రియలో పాల్గొన్నారు.తూర్పు గోదావరి సప్లయి కంపెనీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గా బొట్ల సూర్యారావు ఎన్నిక కాగా అసోసియేషన్ అధ్యక్షులు గా బత్తుల రాజేశ్వరరావు ,కార్యదర్శి గా సారిపల్లి శ్రీనివాస్ కోశాధికారి గా తోట వెంకట రమణ ,సహాయ కోశాధికారిగా బురిడీ త్రిమూర్తులు ఎన్నికైనారు.ఎన్నిక కాబడ్డ నూతన కమిటీ వారికి పలువురు అభినందనలు తెలియజేశారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మండల వ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు.
- నెల్లిపాక పిహెచ్ సి వైద్యులు డా.ప్రత్యూష్

ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ : ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి వరదలు రావడంతో జిల్లా కలెక్టరు వారి ఆదేశాలతో సీజనల్ వ్యాధులు , అంటు వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశాలు ఉన్నందున్న డియం అండ్ హెచ్ఓ జమాల్ భాషా , డిప్యూటీ డియం.అండ్ హెచ్ఓ డాక్టర్ పుల్లయ్య అధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామసచివాలయాల్లోని పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు , రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాలను డియం అండ్ హెచ్ఓ జమాల్ భాషా సందర్శించి మాట్లాడుతూ ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యమని గ్రామస్తులకు సూచించారు. అలాగే ఆరోగ్యంపై పలు సూచనలు సలహాలు పాటించాలని సూచించారు. ఖాళీ డబ్బాలు , వస్తువులలో నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. మురికి నీరు నిల్వ ఉంటే వాటిలో కిరోసిన్ , అయిల్ వంటివి పోయాలని తెలిపారు. డెంగ్యు , మలేరియా , టైఫాయిడ్ వంటి జ్వరాలు బారిన పడకుండా దోమ తెరలు ప్రతి ఒక్కరు వాడాలని అన్నారు. గ్రామాలలో అపరిశుభ్రంగా ఉన్న వీధులలో పర్యటించి గ్రామస్తులకు పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ అరుంధతీ , హెల్త్ సూపర్వైజర్లు గంగరాజు , భాస్కర్ , ఏ.యన్ యంలు బుద్ద సంధ్య , రమణ ,వెంకటమ్మ ,లలిత ,మహేశ్వరి , పార్వతి , తిరుపతమ్మ , ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

విద్యతోనే బంగారు భవిష్యత్తు

COMMUNITY DEVELOPMENT PROGRAMME
DISTRIBUTING SCHOOL SUPPLIES

–రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:బాగా చదువుకుని ప్రతిభ కనబరిస్తేనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. స్థానిక 1వ డివిజన్ నారాయణపురంలో కేర్ ఫర్ ఆల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ పాస్టర్ డి కోటేశ్వరరావు మరియు దేవామణి పర్యవేక్షణలో కేర్ ఫర్ ఆల్ వెల్ఫేర్ సొసైటీ మరియు క్రైస్ట్ మిషన్ చర్చ్ సంయుక్త ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పుస్తకాలు, స్కూలు బ్యాగులు, బట్టల పంపిణీ కార్యక్రమం ఉచితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై పేద విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం మంచి కార్యక్రమం చేపట్టిన కేర్ ఫర్ ఆల్ వెల్ఫేర్ సొసైటీ మరియు క్రైస్ట్ మిషన్ చర్చ్ వారిని అభినందించారు. ఇటువంటి పేద విద్యార్థులను ఆదుకునేందుకు బాధ్యత కలిగిన సమాజ సేవకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర కమిటీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకిరామయ్య, మాజీ కార్పొరేటర్ కడలి రామకృష్ణ, కమిటీ సభ్యులు మారిశెట్టి నరసింహమూర్తి, డి లక్ష్మణరావు, పి దేవానంద్, కె శ్యామ్ కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు

-జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:వరద బాధితులందరికీ ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, బాధితులెవ్వరూ ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం కూనవరం మండలం కూనవరం గ్రామంలో గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావసకేంద్రాన్ని రంపచోడవరం శాసనసభ్యులు మిరియాలశిరీష దేవితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారిద్దరి చేతుల మీదుగా ప్రభుత్వం మంజూరు చేసిన మూడు వేల రూపాయల నగదును, 25 కేజీల ఉచిత బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరద బాతులు తమను ముంపు గ్రామం కింద పరిగణించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ స్పందిస్తూ నిబంధనలను అనుసరించి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా బాధితులందరినీ యఆదుకుంటామని ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు. ఏ ప్రాంతాలలో ఏ సమయంలో నగదు బియ్యం పంపిణీ చేస్తారని విషయాన్ని ముందుగానే ఆయా గ్రామాల వరద బాధితులకు స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ధైర్యంగా ఉండండి - అండగా ఉంటాంవరద ముంపు బాధితులు అందరూ ధైర్యంగా ఉండాలని వారందరికీ అండగా ఉంటామని రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి బాధితులకు ధైర్యాన్ని అందించారు. నగదు బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యురాలు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు వల్ల కొంత సమస్య ఉన్నప్పటికీ, వరదల సమయంలో ప్రభుత్వ యంత్రాంగమంతా ఇక్కడే ఉండి సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి అన్ని విధాల సిద్ధంగా ఉందని, అర్హత గల వారందరినీ గుర్తించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద గృహ నిర్మాణాలు పూర్తి చేసి వారిని వీలైనంత త్వరగా పంపించే ఏర్పాట్లు ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ప్రస్తుత కలెక్టర్ దినేష్ కుమార్ ఇదివరకు ఏ కలెక్టర్ చేయని విధంగా గత పది రోజులుగా చింతూరు లోనే మకాం వేసి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నారని కొనియాడారు. ముంపు సమయంలో బాధితులు ధైర్యంగా, సహనంగా ఉండాలని సూచించారు. జిల్లాస్థాయి అధికారులు అందరూ ఇక్కడే ఉండి బాధితులకు అవగాహన కల్పిస్తూ, ధైర్యాన్ని నూరి పోస్తున్నారని బాధితులకు అండగా ఉంటున్నారని వారి సేవలను సద్వినియోగపరచుకోవాలని సూచించారుఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని విభాగాల అధికారులు మెరుగైన సేవలు అందిస్తున్నారని కలెక్టర్ ను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ముంపు మండలాల నోడల్ అధికారులు సూరజ్ గనోరే, కావూరి చైతన్య, చింతూరు ఏ ఎస్ పి రాహుల్ మీనా, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, పలువురు జిల్లా అధికారులు, డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్, ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు

వైభవంగా ముగిసిన మోదకొండమ్మ జాతర

- ఆకట్టుకున్న దేవతమూర్తుల వేషధారణలు.

.కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: మండలంలోని శ్రీరంగపట్నం మాతృశ్రీ మోదకొండమ్మ జాతర మంగళవారంతో వైభవంగా ముగిసింది. గత వారం రోజుల నుండి మోదకొండమ్మ జాతర సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసి అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు. జాతర సందర్భంగా మహిళ పెద్ద ఎత్తున విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని పసుపు కుంకుమతో పాటు చీరసరే సమర్పించారు. మోదకొండమ్మను రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు అమ్మవారిని దర్శించుకుని, చీరసరే సమర్పించారు. అదేవిధంగా రాజానగరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ మద్దాల పెద్దమ్మాజీరమణ ఆలయ కమిటీ సభ్యులు వెంకటరమణ చౌదరికి పూలమాలవేసి సాల్వతో ఘనంగా సత్కరించారు. జాతరను పురస్కరించుకొని కళలకు నెల వైన శ్రీరంగపట్నం గ్రామంలో అమ్మవారి శక్తి వేషాలు, తీన్మార్ డబ్బులు, గరగ నృత్యాలు, భారీ బ్యాండ్ మేళాలతో అశేష భక్తుల జన సందోహం మధ్య అమ్మవారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయ రాష్ట్రాలతో పాటు వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేశారు.

రఘుదేవపురం-3 లో ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ప్రభుత్వం రఘుదేవపురం పిహెచ్సి లో వైద్యాధికారి ఎన్. రాజు ఆధ్వర్యంలో ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ఫ్యామిలీ ఫిజిషియన్ విధానము ద్వారా మంచానికి పరిమితమైన రోగులకు అత్యవసరమైన వైద్యం వైద్యం అందించబడుతున్నదని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అంటు రోగాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి ఎన్. రాజు తెలిపారు .వైద్యుల సలహా మేరకు నడుచుకోవాలని తెలియజేశారు. వచ్చిన రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఎన్ రాజు, ఎం ఎల్ హెచ్ పి. చిన్నారి, ఏఎన్ఎం రోజా, ఆశాలు వెంకటలక్ష్మి, సాయి, బేబీ తదితరులు పాల్గొన్నారు.

కుక్కలను దూరంగా తరలించాలి....కౌన్సిల్ లో నిర్ణయం...

మండపేట టౌన్ న్యూస్:- మండపేట లో కుక్కల బెడద ఎక్కువగా వుందని వీటిని దూరంగా తరలించే ఏర్పాట్లు తక్షణం చేయాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కోరారు.మునిసిపల్ కౌన్సిల్ సమావేశం లో ఈ అంశాన్ని వైసిపి కౌన్సిలర్ లు పిల్లి శ్రీనివాస్, మండపల్లి రవి కుమార్ లు లేవనెత్తారు. కుక్కలు చాలా దారుణం గా వున్నాయని కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్ పేర్కొన్నారు. దీనిపై పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గతం లో తాడేపల్లి గూడెం నుండి మనుషులు రప్పించి కుక్కలను పట్టి దూరం గా తరలిస్తే వారికి రూ లక్ష బిల్లు ఇప్పటికీ ఇవ్వలేదని ఆరోపించారు. తను రూ 20 వెలు అడ్వాన్స్ ఇచ్చానని వాపోయారు. గత కమిషనర్ బిల్లు పెట్టలేదని విమర్శించారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ తక్షణమే చర్యలు తీసుకోవాలని కమిషనర్ రాము ను ఆదేశించారు.తన వార్డు లో కొత్త కరెంటు స్తంభాలు ఏర్పాటు కు అంచనాలు సిద్ధం చేశారని ఇప్పటికీ అవి విద్యుత్ శాఖ కు వెళ్ళక పోవడం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ సి ఏం ఎఫ్ లో పెండింగ్ లో వుందని సమాధానం ఇచ్చారు.కమిషనర్ మాట్లాడుతూ ఆగస్టు 1 న ఫించన్ లు వంద శాతం అదే రోజు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. వేరే గ్రామాల్లో ఉంటున్న వారిని ఫస్ట్ తారీఖున మండపేట లో వుండే విధంగా కౌన్సిలర్ లు చూడాలని విజ్ఞప్తి చేశారు

వరద ముంపు బాధితులకు ఆహారం పంపిణీ చేసిన తెలుగుదేశం నేతలు

అంబాజీపేట (విశ్వం వాయిస్ న్యూస్) అంబాజీపేట మండలంలో వరద ముంపు బాధితులకు మంగళవారం తెలుగుదేశం నేతలు భోజన పొట్లాలను నందంపూడి , తొండవరం, వాకలగరువు గ్రామాలలో పంపిణీ చేశారు.వరద ముంపు ప్రాంతాలను వారి కుటుంబాలను పరిశీలించి,వరద బాధితులకు ధైర్యం చెప్పారుఈకార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు,కో కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ. జిల్లా బిసి సెల్ ప్రధానకార్యదర్శి బొంతు పెదబాబు. పిఎసిఎస్మాజీ అధ్యక్షులు గణపతి వీర రాఘవులు. మండల ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్సులు, చిన్నం బాల విజయరావు,పెదపూడి శ్రీనివాసరావు,జిల్లా సంస్కృతి విభాగం అధికార ప్రతినిధి రవణం రాము. జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి పితాని కేశవ, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి దొమ్మేటి శ్యామ్, క్లస్టర్ ఇంచార్జ్ నాగా బత్తుల వెంకట సుబ్బారావు . తొండవరం సర్పంచ్ పేరాబత్తుల దొరబాబు, వాకలగరువు సర్పంచ్ మద్దింశెట్టి దొరబాబు, తొండవరం ఎంపిటిసి వాకపల్లి దొరబాబు, పుల్లేటికుర్రు ఎంపీటీసీ పబ్బినీడి రాంబాబు, మండల ఐటీడీపీ అధ్యక్షుడు మట్ట నాగేంద్ర, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గుబ్బల నాగ వెంకటరమణ, నందంపూడి గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు కేతా అర్జునుడు, విప్పర్తి నారాయణరావు, తొండవరం గ్రామ శాఖ అధ్యక్షకార్యదర్శులు పెచ్చెట్టి దుర్గాప్రసాద్, నాని వాకలగరువు గ్రామ శాఖ అధ్యక్షుడు కార్యదర్శులు, చప్పిడి శ్రీను, క్రాప నాగభూషణం, ఇరుసమండ గ్రామ శాఖ అధ్యక్షులు సుంకర గణపతి రావు, అక్కల సత్తిబాబు, మహిపాల తాతాజీ వడ్లమాని కామేశ్వరరావు, దొమ్మేటి రామారావు,పితాని ఈశ్వరరావు, పితాని బుజ్జి, మిద్దెల శ్రీను,మంద రాజేష్. పెచెట్టి హరిబాబు.మంద వెంకటేశ్వరరావు,ఉందుర్తి వెంకటేశ్వరరావు,పితాని మణికంఠ, యేడిద నాగబాబు, పాల్గొన్నారు.

మైనింగ్ పేరుతో దోపిడీ చేస్తే ఖబర్ధార్- ఆర్ఎస్ రత్నాకర్..

ఏలేశ్వరం,ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్..కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రతిపాడులో తహశీల్దార్ కార్యాలయం ముందు సర్వజన సమాజ్ జాతీయ అధ్యక్షుడు ఆర్ఎస్ రత్నాకర్ పలు కుల సంఘాల నాయకులతో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకి పలు కుల సంఘాల నాయకులతో పాటు దాకారపు కృష్ణ,చంద్రాడ నాగేంద్ర, రాజాల రాజకుమార్ (షాలేం) శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ కులాలతో కంపు కొట్టి, దోపిడిమయం అయిపోయిన ఈ సమాజాన్ని తమ వంతుగా ఎంతో కొంత చైతన్యం చేసి అన్ని కులాల, మతాల,వర్గాల ప్రజలకు న్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని ఆయన అన్నారు.అన్ని కులాల, వర్గాల ప్రజలను రాజకీయ వ్యవస్థలో భాగస్వామ్యలను చేయడమే తమ లక్ష్యమని,కులం అనేది ఈ దేశానికి పట్టిన చికిత్స లేని అతిపెద్ద జబ్బు అని వ్యాఖ్యానించారు.ఏ వర్గం ప్రజలకైనా సమస్య వచ్చినా తామెప్పుడూ న్యాయం పక్షమే నిలబడతాం తప్ప కులం పక్షం మద్దతుగా ఉండబోమన్నారు.ముఖ్యంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో క్వారీయింగ్,మైనింగ్ పేరుతో ఇష్టారాజ్యంగా దోపిడీ చేయడంతో పాటు పర్యావరణాన్ని విచ్చలవిడిగా నాశనం చేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మైనింగ్ తవ్వకాలకు మేము వ్యతిరేకం కాదని,చట్టపరంగా తవ్వకాలు జరగని ఎడల ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.కొంతమంది అనుకున్నట్లు నా దగ్గర కోట్ల రూపాయలు లేవని,కనీసం నాకు సొంత ఇల్లు కూడా లేదని వాపోయారు.తమ కుల నాయకులే నాపై అసత్య ప్రచారాలు చేసారని మండిపడ్డారు.ఏ ప్రభుత్వం తప్పు చేసినా ప్రజా సమస్యలపై ముందుండి పోరాడతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు కాతేటి అరుణ్ కుమార్, అనసూరి సతీష్,గొల్లపల్లి సూరిబాబు,దారా నూకరాజు,కూసి కొండబాబు,యాళ్ళ ఏసు,గుర్రాజు,వరదాసు వెంకటేష్,గోనుపాటి రాజు,ఇంటి వీర్రాజు,కొప్పుల ప్రేమబాబు,రాజాల రాజ్ కుమార్,దాకారపు కృష్ణ,చంద్రాడ నాగేంద్ర,ముడదా యేసు,అంబటి గణేష్,బొమ్మల సాయి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ ఫర్ ఆల్ అనే నినాదంతో చంద్రన్న ప్రభుత్వం

అర్హులైన ప్రతీ కుటుంబానికి సొంతిల్లు ఎన్డీఏ ప్రభుత్వంతోనే సాధ్యం

జిల్లా టీడీపీ అధ్యక్షురాలు అనంతకుమారి

కొత్తపేట జూలై 30. విశ్వం వాయిస్ న్యూస్. కొత్తపేట. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే సరికి ప్రభుత్వం ఖజానాలో పైసా కూడా లేదని అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి వివరించారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఏ శాఖలో చూసినా అప్పులే కనపడుతున్నాయి తప్ప ఆదాయ వనరులు ఏమి లేవనీ ఆమె అన్నారు.ముఖ్యమంత్రి గా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే కీలకమైన ఐదు హామీలు అమలుకై ఐదు ఫైల్లపై సంతకం చేశారనీ గుర్తు చేశారు.వేలాదిమంది నిరుద్యోగులు,రైతులు,65 లక్షల మంది పింఛనుదారులు, యువత,పేదలకు లబ్ధి చేకూరుతుందనీ ఆమె చెప్పారు.ఇలా ఇచ్చిన హామీలను ఒక్కక్కటిగా నెరవేర్చుకుంటూ పోతున్న ఎన్డీఏ సర్కార్ ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుందనీ తెలిపారు.హౌసింగ్ ఫర్ ఆల్ అనే నినాదంతో చంద్రన్న ప్రభుత్వం ముందుకు సాగుతుందనీ 2014లో ప్రతీ పేదవాడికి ఇళ్లు కట్టించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పీఎంఏవై వాటా కింద రూ.1.80 లక్షలతో పాటు రాష్ట్ర వాటాగా గ్రామీణ ప్రాంతాల వారికి రూ.50 వేలు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 1 లక్ష సాయం అందించారనీ తద్వారా 12 లక్షల మందికి లబ్ధి చేకూరిందనీ చెప్పారు.2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పేదల కలలపై నీళ్లు పోసిందనీ పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పట్టాలు మాత్రమే ఇస్తాం ఇళ్లు మీరే కట్టుకోవాలని మాట తప్పిందనీ ఆమె వాపోయారు.కేంద్ర సాయం రూ.1.80 లక్షలు తప్ప పేదల ఇంటి నిర్మాణానికి గత ప్రభుత్వం ఇచ్చింది సూన్యం అని చెప్పారు.ఒక్క పట్టణ ప్రాంత లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం కింద రూ.30 వేలు అందించి చేతులు దులుపేసుకున్నారనీ,కేంద్ర గృహ నిర్మాణాల కోసం ఇచ్చిన రూ.5 వేల కోట్లను కూడా దారి మళ్లించారనీ అన్నారు.ఇళ్ళ స్థలాలకు పట్టణాల్లో 1.5 సెంటు గ్రామాలలో 2 సెంట్లు టీడీపీ ఇవ్వగా దాన్ని జగన్ రెడ్డి సెంటుకే కుదించాడని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడంతో పేదల ఆశలు మరలా చిగురించాయనీ పేదవాడి ఆశల మేరకే చంద్రబాబు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు అందజేయనున్నట్లు తెలిపారు.సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేయనుందనీ పేద మధ్య తరగతి వారి కోసం రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా 40 శాతం రూ.1.50 లక్షలు కాగా కేంద్ర ప్రభుత్వం వాటా 60 శాతం రూ.2.50 లక్షలు గా ఉందని,ఇళ్ల నిర్మాణంలో పేదలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకన్నారనీ చెప్పారు.వాటితో పాటు జర్నలిస్టులకు కూడా ఎన్డీఏ ప్రభుత్వం ఇళ్లు కట్టించి ఇవ్వనుందనీ తెలిపారు

పాత కమిషనర్ అవినీతిపై టిడిపి కౌన్సిలర్ ఆరోపణలు...

వాడిగా వేడిగా కౌన్సిల్ సమావేశం...
ట్రాఫిక్ పై చర్యలు చేపట్టాలి...

మండపేట టౌన్ న్యూస్:- మండపేట మున్సిపల్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడి వేడిగా జరిగింది. పురపాలక సంఘ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షత వహించారు. వాడి వేడిగా చర్చ జరిగింది. అన్న క్యాంటీన్ మరమ్మత్తుల నిధుల కేటాయింపు పై కౌన్సిలర్ కాశీ విశ్వనాథం హర్షం వ్యక్తం చేస్తూ పార్టీలకతీతంగా మద్దతు ఇచ్చినందుకు వైసిపి కౌన్సిలర్లను అభినందించారు. దీనిపై కౌన్సిల్ కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ (రాజబాబు) మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల ఆరంభం సంతోషం కలిగించిందన్నారు. తమ పార్టీ కి చెందిన చైర్ పర్సన్ పై వత్తిడి ఉందని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ వత్తిడి ఉందో లేదో తెలియదని పేర్కొన్నారు. భోజనాలు పెట్టడం అనే నలుగురికి ఉపయోగపడే కార్యక్రమాన్ని తాము ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. మండపేట మున్సిపాలిటీకి సంబంధించి అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ సహకరిస్తామని తెలిపారు. వాటర్ వర్క్స్ లో చెత్త తరలించే ఆటోలు సుమారు 16 మూలన పడి ఉన్నాయని వాటిని బయటకు తీసుకొస్తే ఉపయోగకరంగా ఉంటాయని టిడిపి కౌన్సిలర్ కాసిన కాశీ విశ్వనాథం పేర్కొన్నారు. పారిశుద్ధ నిర్వహణకు ఉపయోగపడే విధంగా వాటిని వినియోగంలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. దీనిపై కమిషనర్ బి రాము సమాధానం ఇస్తూ దీనికి పది మంది డ్రైవర్లు అవసరం అవుతారని కొన్ని పరికరాలు కూడా ఏర్పాటు చేయవలసివుందన్నారు. డ్రైవింగ్ రిజిస్ట్రేషన్లు చేయించిన అనంతరం వాటిని ఉపయోగంలోకి తీసుకొస్తామని సమాధానం ఇచ్చారు. పారిశుధ్యం అద్వాన్నం గా ఉందని బ్లీచింగ్ కాకుండా ముగ్గు శుద్ధ జల్లుతున్నారని టిడిపి కౌన్సిలర్ చుండ్రు సుబ్బారావు చౌదరి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మునిసిపల్ కమిషనర్ టీ రామ్ కుమార్ ఇక్కడ అవినీతికి పాల్పడ్డారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన హయాంలో మొత్తం 231 ఫైల్స్ పై సంతకాలు పెట్టారని వాటి అన్నింటిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అక్రమ భవనాలను ప్లాన్ ఇచ్చేటప్పుడు ఆయన హయాంలో ఇక్కడ ఏర్పాటు అయిన లేఅవుట్లపై సమగ్ర విచారణ చేస్తే అవినీతి బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. దీనిపై తాను ఇప్పటికే మునిసిపల్ డిఎంఏ కు లిఖితపూర్వక ఫిర్యాదు చేస్తున్నట్లు వెల్లడించారు. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. బదిలీ పై ధర్మవరం వెళ్ళేటప్పుడు ట్రైన్ లో కూడా ఆదాయం వచ్చే ఫైళ్ళపై సంతకాలు చేశారని విమర్శించారు. ఆయన హయాంలో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదంటూ దుయ్యబట్టారు. గొల్లపుంత మునిసిపల్ వాణిజ్య షాప్ లను అనధికారికంగా అద్దులు కు ఇచ్చి వాటిని దిగమింగిన వారిపై తీసుకున్న చర్యలను వివరించాలని ప్రశ్నించారు. తక్షణమే మున్సిపల్ రికవరీ చట్టాన్ని ఉపయోగించి సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. మండపేట పట్టణంలో పెరిగిపోతున్న ట్రాఫిక్ పై పలువురు కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. కౌన్సిలర్ యరమటి గంగరాజు మాట్లాడుతూ మండపేట వాణి మహల్ నుండి సూర్య మహల్ వరకు ఉన్న ట్రావెల్స్ బంగ్లా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ల అద్దె దారుల వ్యవహార శైలిని తప్పుపట్టారు. షాపుల్లో ఉండవలసిన సరుకులు అన్నింటిని రోడ్డు మార్జిన్ వరకు బయటపెట్టి ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్నారని దుయ్యబట్టారు. కనీసం సైకిళ్లు కూడా వెళ్లే పరిస్థితి అక్కడ ఉండడం లేదని షాపుల్లో వ్యాపారం నిర్వహించుకోవాల గాని రోడ్లపై సరుకులు పెడుతున్నారని దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆక్రమణలు తొలగించాలని కోరారు. కలవపువ్వు సెంటర్ రాజారత్న వాణి మహల్ తదితర సెంటర్లలో నిత్యం ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుందని ఆయాచోట్ల పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మున్సిపల్ కో ఆప్షన్స్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ మాట్లాడుతూ నానాటికి ట్రాఫిక్ సమస్య జటిలమవుతుందన్నారు. స్వయంగా తాము నివసిస్తున్న నాళం వారి వీధి పరిస్థితిని ఆయన వివరించారు. గతంలో చాలా సార్లు తాను ఈ అంశంపై మాట్లాడానని పేర్కొన్నారు. అయినప్పటికీ ఆక్రమణలు పెరిగాయి కానీ తగ్గలేదన్నారు. నివాస ప్రాంతాల్లో వాణిజ్య భవనాలను ఏర్పాటు చేసి ఈ పరిస్థితికి కారణమయ్యారని ఆరోపించారు. గతంలో పనిచేసిన అధికారులు అవినీతికి పాల్పడి అనుమతులు ఇచ్చేసారంటూ దుయ్యబట్టారు. ముఖ్యంగా మెయిన్ రోడ్డు కె.పి రోడ్డు వల్లూరు వారి వీధిలో పరిస్థితులను ఆయన వివరించారు. దాసి రెడ్డి వారి వీధి సంక వారి వీధి పరిస్థితిని కౌన్సిలర్ చుండ్రు సుబ్బారావు చౌదరి వివరించారు. పెరిగిపోతున్న ట్రాఫిక్ ఇబ్బందులను ఆయన వివరించారు .ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు స్పందిస్తూ ట్రాఫిక్ సమస్య అత్యంత క్లిష్టం గా ఉన్న విషయం వాస్తవమేనని పేర్కొన్నారు. ఈ కౌన్సిల్లో ఉన్న 33 మంది సభ్యులతో పాటు తనతో సహా అందరి ఇళ్ల వద్ద షాపుల వద్ద లేదా వాణిజ్య సంస్థల వద్ద నిబంధనలు పాటించి అక్కడ ఏమైనా ఆక్రమణ లు ఉంటే వాటిని తొలగించుకుని అనంతరం సమావేశం వేసి ఆక్రమణల తొలగింపు పై చర్చిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మండపేట పట్టణంలో తొలి నుండి ఒక అలవాటు ఉందని ఎక్కడైతే డ్రైన్ ఉంటుందో అక్కడి వరకు ఇంటి నిర్మాణం చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అయితే ఇది భవిష్యత్తు తరాలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందన్నారు. ప్రణాళిక బద్ధమైన పట్టణాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కాగా అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి కౌన్సిలర్లతో కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని దీనికి తాను సహకరిస్తానని స్పష్టం చేశారు

మైనింగ్ పేరుతో దోపిడీ చేస్తే ఖబర్ధార్- ఆర్ఎస్ రత్నాకర్..

ఏలేశ్వరం,ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్..కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రతిపాడులో తహాశీల్దార్ కార్యాలయం ముందు సర్వజన సమాజ్ జాతీయ అధ్యక్షుడు ఆర్ఎస్ రత్నాకర్ పలు కుల సంఘాల నాయకులతో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకి పలు కుల సంఘాల నాయకులతో పాటు దాకారపు కృష్ణ,చంద్రాడ నాగేంద్ర, రాజాల రాజకుమార్ (షాలేం) శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ కులాలతో కంపు కొట్టి, దోపిడిమయం అయిపోయిన ఈ సమాజాన్ని తమ వంతుగా ఎంతో కొంత చైతన్యం చేసి అన్ని కులాల, మతాల,వర్గాల ప్రజలకు న్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని ఆయన అన్నారు.అన్ని కులాల, వర్గాల ప్రజలను రాజకీయ వ్యవస్థలో భాగస్వామ్యలను చేయడమే తమ లక్ష్యమని,కులం అనేది ఈ దేశానికి పట్టిన చికిత్స లేని అతిపెద్ద జబ్బు అని వ్యాఖ్యానించారు.ఏ వర్గం ప్రజలకైనా సమస్య వచ్చినా తామెప్పుడూ న్యాయం పక్షమే నిలబడతాం తప్ప కులం పక్షం మద్దతుగా ఉండబోమన్నారు.ముఖ్యంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో క్వారీయింగ్,మైనింగ్ పేరుతో ఇష్టారాజ్యంగా దోపిడీ చేయడంతో పాటు పర్యావరణాన్ని విచ్చలవిడిగా నాశనం చేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మైనింగ్ తవ్వకాలకు మేము వ్యతిరేకం కాదని,చట్టపరంగా తవ్వకాలు జరగని ఎడల ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.కొంతమంది అనుకున్నట్లు నా దగ్గర కోట్ల రూపాయలు లేవని,కనీసం నాకు సొంత ఇల్లు కూడా లేదని వాపోయారు.తమ కుల నాయకులే నాపై అసత్య ప్రచారాలు చేసారని మండిపడ్డారు.ఏ ప్రభుత్వం తప్పు చేసినా ప్రజా సమస్యలపై ముందుండి పోరాడతామనిఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు కాతేటి అరుణ్ కుమార్,అనసూరి సతీష్,గొల్లపల్లి సూరిబాబు,దారా నూకరాజు,కూసి కొండబాబు,యాళ్ళ ఏసు,గుర్రాజు,వరదాసు వెంకటేష్,గోనుపాటి రాజు,ఇంటి వీర్రాజు,కొప్పుల ప్రేమబాబు,రాజాల రాజ్ కుమార్,దాకారపు కృష్ణ,చంద్రాడ నాగేంద్ర,ముడదా యేసు,అంబటి గణేష్,బొమ్మల సాయి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు..

THE AEGIS OF NALSA
MANDAL LEGAL SERVICES COMMITTEE
PRATHIPADU

ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్..ఏలేశ్వరం మండలం ఎర్రవరం శ్రీ సూర్య జూనియర్ కాలేజీలో డ్రగ్స్,రోడ్డు ప్రమాదాల నివారణ పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది .మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో , ప్రత్తిపాడు కోర్టు సివిల్ జడ్జి కాటం భాను, ప్యానెల్ న్యాయవాదులు బుగత శివ,అవసరాల దేవి, బి. మధు, తదితరులు పాల్గొని మోటారు వాహన చట్టం అమలు, ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ ఉపయోగం, లైసెన్స్ లేకుండా జరిగే ప్రయాణాలు, సీట్ బెల్ట్ ఉపయోగం తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ,చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రత్యేకించి విద్యార్థులు మోటార్ సైకిల్ లు లైసెన్సు లేకుండా, హెల్మెట్లు లేకుండా నడుపుతున్నారని, వీటివల్ల ప్రమాదాల బారిన పడుతున్నారని,పోలీసులు కేసులు నమోదు చేస్తే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా శిక్షార్హులవుతారని పేర్కొన్నారు, ప్రమాదాల నివారణకు తమ వంతు ప్రయత్నం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. నూతన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉంటే ఇటువంటి నేరాలకు పాల్పడరని వారు పేర్కొన్నారు. ప్యానల్ అడ్వకేట్లు బుగత శివ,అవసరాలు దేవి , బి. మధు, కరస్పాండెంట్ కె.వివి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ యలమంచిలి శేఖర్, గంటా శ్రీరామ్ ప్రసాద్ , మంతిన వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు

50 కోట్లతో జగ్గంపేట నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు డ్రైన్లు పూర్తి చేస్తా ఎమ్మెల్యే జ్యోతుల

జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశంలో మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని మరోసారి నిరూపితం అయ్యేవిధంగా ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం మెటీరియల్ కాంప్రెంటేటివ్లో 2000 కోట్లు మిగిలి ఉన్న నిధులను గత ప్రభుత్వం చేతకానితనం వల్ల ఖర్చు పెట్టలేని నిధులు ఈరోజు పంచాయతీరాజ్ గ్రామీణ ఉపాధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వెలికి తీయడం ఆ నిధులతో నియోజకవర్గాల అభివృద్ధికి కేటాయించడం చాలా అభినందనీయమని జగ్గంపేట నియోజకవర్గానికి 150 కోట్లు కేటాయించుకుని జగ్గంపేట పంచాయతీకి 10 కోట్లు గోకవరం పంచాయతీకి 10 కోట్లు నిధులతో డ్రైనేజీ సిమెంట్ రోడ్లు పూర్తిస్థాయిలో నిర్మాణం చేసుకుని ప్రతి గ్రామంలో కూడా 100% సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. అది కూడా 2024 సంవత్సరం పూర్తి అయ్యేసరికి పనులు చేయడానికి టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామాల్లో ఎస్టిమేట్లు తయారుచేసి పంపించాలని కోరారు. నిబద్ధత కల పనిచేయగల ముఖ్యమంత్రి చంద్రబాబు అనడానికి నిదర్శనం ఈరోజు ఈ నిధులను తీసుకురావడమేనని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, గోవిందపురం సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు, పొట్రు కృష్ణ, కొల్లు రామకృష్ణ, కమ్మిల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగు సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ మన రాజమండ్రి, విజయవాడలో!

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చూసుకున్న జీ తెలుగు 'సరిగమప సీజన్ 16- ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్'ను ప్రారంభించడానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ఆడిషన్స్ నిర్వహిస్తోంది.ప్రతిభను ప్రోత్సహిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీసేందుకు ఈ శని,ఆదివారాల్లో మన రాజమండ్రి, విజయవాడలో ఆడిషన్స్ నిర్వహిస్తోంది.15-30 సంవత్సరాల వయస్సుగల గాయనీగాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకోవచ్చు. సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతాయి.రాజమండ్రిలో ఆగస్టు 03న కలామ్ జూనియర్ %డ% డిగ్రీ కాలేజ్, కన్నమ్మ తల్లి స్ట్రీట్, అల్కాట్ గార్డెన్స్,మెయిన్ రైల్వేస్టేషన్ ఎదురుగా, ఆగస్టు 04న విజయవాడలోని గేట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ సైన్సెస్, గురునానక్ కాలనీ, పటమట హైస్కూల్ రోడ్, బెంజ్ సర్కిల్ సమీపంలో ఆడిషన్స్ జరగనున్నాయి. వివరాల కోసం 9154670067 నెంబర్ కు సంప్రదించవచ్చును. ఆసక్తి గలవారు జీ తెలుగు అందిస్తున్న ఈ గోల్డెన్ ఛాన్స్ను మిస్ కావద్దు!అంతేకాదు ఔత్సాహికులు ఆగస్టు 30 వరకు డిజిటల్ ఆడిషన్స్ ద్వారా కూడా ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవచ్చు. పాట పాడిన తమ వీడియోలను 9154670067 నెంబర్కి వాట్సాప్ లేదా ఇమెయిల్ ద్వారా పంపవచ్చు. ఇంకెందుకు ఆలస్యం జీ తెలుగు 'సరిగమప సీజన్ 16-ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్' టైటిల్ కోసం మీరూ పోటీలో పాల్గొనండి


AUDITIONS
15 నుండి 30 మధ్య ఉన్న TALENTED SINGERS
అందరికీ స్వాగతం పలుకుతున్నాం
RAJAHMUNDRY
VIJAYAWADA
3rd AUG 2024
కలామ్ జూనియర్ & డిగ్రీ కాలేజ్
కన్నమ్మ తల్లి స్ట్రీట్, అల్కాట్ గార్డెన్స్
మెయిన్ రైల్వే స్టేషన్ ఎదురుగా
4th AUG 2024
గేట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మానేజ్మెంట్ & సైన్సెస్
గురునానక్ కాలనీ
పటమట హై స్కూల్ రోడ్, బెంజ్ సర్కిల్ సమీపం
Timings : 9:30AM TO 4PM
9154670067
స రి గ మ ప
THE NEXT SINGING YOUTH ICON

స్వచ్ఛ భారత్ పక్వాడ మరియు క్లీన్ అండ్ గ్రీన్ లో పాల్గొన్న ఆదిత్య వాలంటీర్లు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వందమందికి పైచిలుకు వాలంటీర్లు మరియు ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ కి చెందిన డాక్టర్ గోలి రామారావు, కే సుధాకర్ పట్నాయక్, పి.వి.యస్. కృష్ణారావు, చందనరాజు, శశికుమార్ ,ర్యాన్ బాక్స్ సత్యనారాయణ ఇంజనీర్ మూర్తి, ఆజాద్ రాజ్, బిజెపి లీడర్, మాజీ కార్పొరేటర్ కురగంటి సతీష్, టీచర్స్ అసోసియేషన్ నుండి బాబ్జి , ఆదిత్య కంప్యూటర్ ఉపన్యాసకులు పోలుకొండ సాయి, ఎన్.ఎస్.ఎస్ .ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరరావు డాక్టర్ బి హెచ్.వి రమాదేవి,కె .మహేశ్వరి తదితరులు ఆదివారం స్వచ్ఛభారత్ పక్వాడ మరియు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ జి. వి. ఎస్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నూ, రాజమండ్రి ఆదిత్య సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాలంటీర్లు దేవిచౌక్ లోని సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ ఎదురుగా నున్న పశువుల వైద్యశాలలో ఆదిత్య వాలంటీర్లు ,ప్లాస్టిక్ కవర్లు ఏరి,వ్యర్థ పదార్థాలను తొలగించి, ప్రాంగణాన్నంత శుభ్రపరచి,ఎఫ్, ఎస్ ,ఎస్ వారు ఏర్పాటు చేసిన 12 అడుగుల 20 మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సౌత్ జోన్ డిఎస్పి ఎం .అంబికాప్రసాద్ మాట్లాడుతూ ఇంత అత్యధిక సంఖ్యలో ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు ఆదిత్య కళాశాల నుండి పాల్గొనడం తనకు సంతోషంగా ఉందని, బాల్యం నుండే విద్యార్థిని విద్యార్థులకు కష్టం సుఖం తెలిసేలాగా పెంచాలని, ముందు సైకిల్ మీద ప్రయాణిస్తే సైకిల్ మీద నుండి పడినప్పుడు దెబ్బలు అనుభవంతో బండి కొనిచ్చిన జాగ్రత్తగా నడిపే శక్తి వస్తుందని, యువతను సాంస్కృతిక , ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లోనే గాక, ఇస్కాన్ రోటరీ వంటి అంతర్జాతీయ సంస్థల కైవసం చేసుకోవడం అని తెలియజేశారు. తాను బాల్య నుండి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ గా ఉన్నాననిఆఫీసర్ గా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి,(రిమోట్ ఏరియాలలో) అంటే ప్రాణమని ఇప్పుడు ఆ సంప్రదాయాన్నివెళ్లారని ఇందిరాగాంధీ పురస్కారం కూడా పొందారని,ఎన్ఎస్ఎస్ ను అత్యున్నత శిఖరాలకు తీసుకువెళ్లారని, ఆయన ఆధ్వర్యంలో డాక్టర్ బి హెచ్. వి .రమాదేవి ,

రాజకీయాలు అతీతంగా అభివృద్ధి

.మండపేట టౌన్ న్యూస్:- మండపేట నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఎక్స్ అఫిషియో సభ్యునిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం సరిగ్గా జులై 28న శాసనసభ సమావేశాలు జరిగాయని పేర్కొన్నారు. ఆ సమావేశాల్లో తాను శాసనసభ్యుడిగా పాల్గొని అన్న క్యాంటీన్ లపై ప్రశ్నించానని పేర్కొన్నారు. అప్పుడు మంత్రి బొత్స సత్యనారాయణ అన్న క్యాంటీన్లు కొనసాగుతాయని ప్రకటించారని పేర్కొన్నారు. కాగా అవకతవకలు సరిచేసి అన్న క్యాంటీన్లు ఆరంభిస్తామని చెప్పారని సరిగ్గా ఆగస్టు ఒకటిన అన్న క్యాంటీన్లను మూసివేసారని పేర్కొన్నారు. పేదవారికి అతి తక్కువ ధరకే భోజనం పెట్టే విధానం ఆ ప్రభుత్వానికి నచ్చకపోవడం విచారకరమన్నారు. ఐదేళ్లపాటు అన్న క్యాంటీన్లు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.తమ కోటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా వచ్చే నెల నుండి అన్న క్యాంటీన్లు ఆరంభిస్తున్నట్లు వెల్లడించారు.కాగా మండపేట ఏడిది రోడ్డులోని అన్న క్యాంటీన్ మరమ్మతులకు సంబంధించి మున్సిపాలిటీ నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కౌన్సిల్ , చైర్ పర్సన్ ను అభినందించారు. ఇదే అంశంలో చైర్పర్సన్ కు ఒత్తిడి ఎదురైనప్పటికీ నిధులు కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. గతంలో ధాన్యం కమిషన్ సొమ్ములతో డొక్కా సీతమ్మ భవనం నిర్మించమన్నారు. అలాగే గొల్లపుంత లో మహిళా శక్తి భవనం నిర్మాణానికి నిధులు ఇచ్చామన్నారు. పూర్తిగా కావచ్చే దశలో ఉందన్నారు. అప్పటి వైఎస్అర్ పార్టీ నాయకులు తాను కమిషన్ సొమ్ములు దిగమింగినట్లు తనపై ఆరోపణలు గుప్పించారని ఆరోపించారు. దీనికి అప్పటి ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ హయాంలో జరిగిన సమావేశంలో తాను ప్రతి సవాల్ విసిరానని గుర్తు చేశారు. డ్వాక్రా సంఘాల వారి వివాహాలు చేసుకునేందుకు ఆయా డ్వాక్రా భవనాలు ఉపయోగకరంగా ఉంటాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వచ్చేనెల శ్రావణమాసంలో గొల్ల పుంత మహిళా శక్తి భవన్ భవనాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. మండపేట మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న పాత పార్కు ఖాళీ స్థలం గంజాయి అడ్డాగా మారిందని ఎమ్మెల్యే ఆరోపించారు. గత కొన్ని ఏళ్లు గా నిరుపయోగంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఇక్కడ గతంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నప్పటికీ కార్యాచరణ జరగలేదని వాపోయారు. అక్కడ భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉండే మంచి నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉంటుందని దీనికి కౌన్సిలర్ సభ్యులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మండపేట పురపాలక సంఘానికి 2000లో తాను చైర్మన్ గా ఎన్నికైన సమయం లో పరిస్థితిని వివరించారు. కనీసం జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండేది కాదని పేర్కొన్నారు. దివంగత వేగుళ్ళ వీర్రాజు చేసిన ఆలోచన వల్ల మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా అప్పట్లో రాజమండ్రి,కాకినాడ కు లేని ఆదాయం మండపేటకు వచ్చేదన్నారు. అనంతరం దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వమే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకున్నారన్నారు. అప్పటినుంచి జీతాల భారం తప్పిందన్నారు. ఇక తాను చైర్మన్ గా ఉండగా వ్యవస్థను గాడిలో పెట్టానని అనంతరం ఆదాయ వనరులు పెంపు కోసం కృషి చేశామన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు మున్సిపాలిటీ ఆర్థిక పరిపుష్టి కలిగి వుందని పేర్కొన్నారు . ఈ అత్యంత ఖరీదైన ప్రదేశాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా మలుచుకునేలా చర్యలు చేపడతామని వెల్లడించారు . విద్యుత్ శాఖకు సంబంధించి నియోజకవర్గంలో 78 ట్రాన్స్ఫార్మర్లు అవసరమవుతాయని పేర్కొన్నారు. ఇందులో కపిలేశ్వరపురం మండలంలో 38, మండపేట పట్టణంలో 27 మంజూరు అయ్యాయన్నారు. ఇప్పటికే కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి లో ఆరు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చే రెండు మూడు నెలల్లో అన్నిచోట్ల ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు . ఇప్పటికీ మండపేటకు మూడు సబ్ స్టేషన్ లో ఉన్నప్పటికీ భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మండపేట పట్టణ పరిధిలో సబ్ స్టేషన్ నిర్మాణం ఆవశ్యకతను ఆయన వివరించారు. దీంతో పట్టణంలోని మూడు ప్రదేశాల్లో దీన్ని ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు

మంచు విష్ణు వార్నింగ్‌కి మీనా రియాక్షన్!

సోషల్ మీడియాలో మరియు యూట్యూబ్ లో తప్పుడు వార్తలు, పుకార్లు ప్రచారం చేస్తూ, ట్రోల్స్ పేరుతో అసభ్య వీడియోలను క్రియేట్ చేస్తున్న వారిపై కఠిన చర్యలకు సిద్ధం అవుతున్నట్లుగా మూవీ ఆర్టిస్ట్ అసోషియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు ప్రకటించిన విషయం తెల్సిందే. మంచు విష్ణు ప్రకటనకు చాలా మంది స్పందించారు. ఇండస్ట్రీలో చాలా మంది విమర్శలు ఎదుర్కొంటున్నారు, తప్పుడు వార్తల వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న వారు ఉన్నారు. వారందరూ కూడా మంచు విష్ణు నిర్ణయాన్ని సమర్థిస్తూ ప్రకటనలు చేయడం జరిగింది. డిజిటల్ ప్లాట్ ఫామ్ పై ఉన్న తప్పుడు వార్తలను 48 గంటల్లో తొలగించాల్సిందిగా మంచు విష్ణు ఇచ్చిన మాస్ వార్నింగ్ ను సీనియర్ హీరోయిన్ మీనా కూడా సమర్థించారు. తప్పుడు వార్తలను యూట్యూబ్ ద్వారా జనాల్లోకి తీసుకు వెళ్తున్న వారు కచ్చితంగా శిక్షార్హులు అంటూ మీనా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇండస్ట్రీలో ఉన్న నటీనటుల యొక్క సమగ్రతను మరియు వారి యొక్క ప్రైవేట్ లైఫ్ ను కాపాడటం కోసం మంచు విష్ణు తీసుకున్న నిర్ణయం అభినందనీయం. మా కార్యవర్గం కు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాను. నెగటివ్ కామెంట్స్, సోషల్ మీడియా దాడులను ఎదుర్కోడంలో ఒకరికి ఒకరు మద్దతుగా ఉండాలని మీనా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కిరణ్ అబ్బవరం డెస్టినేషన్ వెడ్డింగ్

ఈ మధ్యకాలంలో డెస్టినేషన్ వెడ్డింగ్ అనేది అందరి అభిరుచిగా మారిపోయింది. ముఖ్యంగా సెలబ్రెటీలు వారి ఆర్థిక సామర్థ్యం బట్టి ఇండియాలో కొన్ని ప్రాంతాలని ఎంపిక చేసుకుంటూ డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకుంటున్నారు. కొంతమంది విదేశాలలో వారికి ఇష్టమైన ప్రదేశాలలో గ్రాండ్ గా పెళ్లిళ్లు చేసుకొని ఒకటవుతున్నారు. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి జంట ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు. ఈ ఏడాది టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం పెళ్లి పీటలు ఎక్కబోతున్న సంగతి తెలిసిందే. కిరణ్ అబ్బవరం మొదటి సినిమా హీరోయిన్ రహస్య గోరఖ్ తో చాలా కాలంగా ప్రేమాయణం సాగిస్తున్నారు. ఫైనల్ గా పెద్దలని ఒప్పించి వీరిద్దరూ భార్యాభర్తల బంధంలోకి అడుగుపెట్టబోతున్నారు. ఇప్పటికే ఎంగేజ్మెంట్ చేసుకున్నారు. ఆగష్టు 22న వీరిద్దరు పెళ్లి పీటలు ఎక్కబోతున్నారు. వీరు తమ పెళ్లిని కేరళలో డెస్టినేషన్ వెడ్డింగ్ కి ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్యలోనే ఈ పెళ్లి వేడుక కేరళలో జరగబోతోందంట. అయితే కెరియర్ లో సక్సెస్ అయిన తర్వాత పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయ్యి వారి ప్రేమని సీక్రెట్ గా ఉంచారు. కిరణ్ అబ్బవరం ప్రస్తుతం టాలీవుడ్ లో హీరోగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్నారు. దీంతో పెళ్లి పీటలు ఎక్కడానికి సిద్ధమయ్యారు. ఎంగేజ్మెంట్ ద్వారా వీరి ప్రేమని నెక్స్ట్ లెవల్ కి తీసుకొని వెళ్తున్నట్లు రివీల్ చేశారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం కిరణ్ అబ్బవరం "క" అనే మూవీ చేస్తున్నారు. పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా డిఫరెంట్ కాన్సెప్ట్ తో ఈ సినిమా రెడీ అవుతోంది.

ఐషాపాప హై గ్లామర్ డోస్

నేహా శర్మ చెల్లెలు ఐషా శర్మ కూడా అక్క దారిలోనే నటిగా బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. మోడల్ గా కెరియర్ స్టార్ట్ చేసిన ఐషా శర్మ తరువాత 2018లో జాన్ అబ్రహం హీరోగా తెరకెక్కిన సత్యమేవ జయతే సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఆ మూవీతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే తరువాత ఐషా శర్మకి పెద్దగా అవకాశాలు రాలేదు. 2022లో షైనింగ్ విత్ సర్మాస్ అనే వెబ్ సిరీస్ లో కూడా నటించింది. అలాగే ఇప్పటి వరకు మూడు మ్యూజిక్ వీడియోస్ లలో కూడా ఈమె సందడి చేసింది. హీరోయిన్ గా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాకపోయిన ఐషా శర్మ సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటోంది. ఇన్ స్టాగ్రామ్ లో రెగ్యులర్ గా ఫోటోలని, అప్డేట్స్ ని షేర్ చేస్తూ ఉంటుంది. ఈ బ్యూటీకి ఇన్ స్టాగ్రామ్ లో 6.8 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. అందుకే ఎలాంటి ఫోటోలని షేర్ చేసిన లక్షల్లో లైక్స్ వస్తూ ఉంటాయి. అక్క నేహా శర్మ ఇన్ ఫ్లూయెన్స్ ఐషా శర్మ మీద ఎక్కువగానే ఉన్నట్లు కనిపిస్తూ ఉంటుంది. ఎప్పటికప్పుడు గ్లామర్ పిక్స్ ని ఇన్ స్టాగ్రామ్ లో ఈ బ్యూటీ షేర్ చేస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా టెన్నిస్ కోర్టులో టెన్నిస్ స్పోర్ట్స్ స్టార్స్ వేసే స్కర్ట్, జాకెట్ తో ఐషా శర్మ ఫోటోలకి ఫోజులిచ్చింది. ఈ కాస్ట్యూమ్స్ తో ఐషా శర్మ అచ్చం టెన్నిస్ స్పోర్ట్స్ గర్ల్ లా ఉందనే కామెంట్స్ నెటిజన్లు నుంచి వినిపిస్తున్నాయి.

టార్గెట్ డబుల్ ఇస్మార్ట్?

Double ISMART

ఇస్మార్ట్ శంకర్ సినిమాతో మంచి సక్సెస్ చూసిన రామ్ - పూరి ఇప్పుడు సీక్వెల్ గా వస్తున్న డబుల్ ఇస్మార్ట్‌తో మరో హిట్ కొట్టడానికి రెడీ అవుతున్నారు. ఈ సినిమా సాంగ్స్ తో ఇప్పటికే మాస్ ఆడియెన్స్ లో మంచి హైప్ క్రియేట్ చేసుకుంది. సినిమా విడుదలకు ఇంకా రెండు వారాలే మిగిలివున్నాయి. ఈ టైమ్ సినిమాకు సంబంధించిన ప్రమోషన్ చేస్తున్న మేకర్స్ చాలా కాన్ఫిడెన్స్ తో కనిపిస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్ లోనే సినిమాను విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇదే టైమ్ లో కొన్ని రూమర్స్ కూడా వైరల్ అవుతున్నాయి. ఎంతవరకు నిజం అనే విషయంలో అసలు క్లారిటీ లేదు కానీ సినిమాకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. నైజాంలో ఎగ్జిబిటర్ల వివాదం ఇంకా వేడెక్కిందనే టాక్ వస్తోంది. ఫిలిం ఛాంబర్ నుండి ఇదివరకే మేకర్స్ కు రిలీఫ్ కలిగేలా క్లీన్ చిట్ వచ్చినప్పటికీ, ఎగ్జిబిటర్లకు లైగర్ కు సంబంధించి తగినంత నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారట. నైజాం ఏరియా ఎగ్జిబిటర్లకు ఎనిమిది కోట్ల వరకు రాయితీ ఇవ్వాలట. ఇప్పుడు, లీగల్ గా లయబులిటీ లేకపోయినా, థియేటర్ల యజమానులతో విభేదాలు తొలగించేందుకు ప్రయత్నం చేస్తున్నారని కథనాలు వస్తున్నాయి. నైజాంలోని థియేటర్ యజమానులు అంతా కలిసి ఇస్మార్ట్ సినిమాను ప్రదర్శించకూడదని నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రచారం నడుస్తోంది. అయితే ఈ విషయంలో ఇప్పటివరకు ఎవరు అసలు క్లారిటీ ఇవ్వలేదు. ఇక సోషల్ మీడియాలో అయితే డబుల్ ఇస్మార్ట్ ను టార్గెట్ చేశారా? అనే విధంగా కామెంట్స్ వస్తున్నాయి. నిజానికి డిస్ట్రిబ్యూటర్స్ కు డబ్బులు ఇవ్వకుంటే వాళ్ళ థియేటర్లలో ఇస్మార్ట్ పడదు. ప్రముఖ సంస్థల చేతిలోనే 130కి పైగా థియేటర్లు అయితే ఉన్నాయి. మరి ఇది ఎంతవరకు నిజం అనేది తెలియాలి అంటే మేకర్స్ నుంచి ఒక క్లారిటీ రావాలి. ఇక డబుల్ ఇస్మార్ట్ కు పోటీగా రవితేజ-మిస్టర్ బచ్చన్, విక్రమ్ తగలాన్ సినిమాలు కూడా ఉన్నాయి. థియేటర్స్ పంపిణీ విషయంలో కూడా చర్చలు గట్టిగానే జరిగే అవకాశం అయితే ఉంది. ఇక డబుల్ ఇస్మార్ట్ పై వస్తున్న అనేక రకాల గాసిప్స్ ఆ సినిమాపై హైప్ అయితే తగ్గించలేదు.

పింఛన్లు నూరు శాతం పంపిణీచేయాలి

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ : మంగళవారం పింఛన్ల పంపిణీ పై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు కు అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ మండలంలో 23 సచివాలయం ల పరిధిలో 9540 పింఛన్లు 166 మంది సిబ్బంది ఆగస్టు 1 న పంపిణీ చేస్తారని ఈ పంపిణీ కార్యక్రమం కార్యదర్శులు పర్యవేక్షణ చేస్తూ మొదటి రోజు నూరు శాతం పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు . తహసీల్దార్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఉదయం 5 గం కు పంపిణీ మొదలు పెట్టాలని, సాంకేతిక సమస్యలు వస్తే గ్రూప్ లో పోస్ట్ చేయాలన్నారు ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, తహసీల్దార్ సునీల్ కుమార్, ఏ ఓ లక్ష్మణ రావు, ఈఓ ఆర్డీ ఎన్ వి సత్యనారాయణ, కార్యదర్శులు రాజమోహన్, శ్రీనివాస్, సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ పక్వాడ క్లీన్ అండ్ గ్రీన్‌లో పాల్గొన్న ఆదిత్య వాలంటీర్లు

బాల్యం నుండే విద్యార్థిని,విద్యార్థులకు కష్టం సుఖం తెలిసేలా పెంచాలి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వందమందికి పైచిలుకు వాలంటీర్లు మరియు ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ కి చెందిన డాక్టర్ గోలి రామారావు, కె సుధాకర్ పట్నాయక్, పి.వి.యస్. కృష్ణారావు, చందనరాజు, శశికుమార్ ,ర్యాన్ బాక్స్ సత్యనారాయణ ఇంజనీర్ మూర్తి, ఆజాద్ రాజ్, బిజెపి లీడర్, మాజీ కార్పొరేటర్ కురగంటి సతీష్, టీచర్స్ అసోసియేషన్ నుండి బాబ్జి , ఆదిత్య కంప్యూటర్ ఉపన్యాసకులు పోలుకొండ సాయి, ఎన్.ఎస్.ఎస్ .ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరరావు డాక్టర్ బి హెచ్.వి రమాదేవి,కె .మహేశ్వరి తదితరులు ఆదివారం స్వచ్ఛభారత్ పక్వాడ మరియు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ జి. వి. ఎస్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నూ, రాజమండ్రి ఆదిత్య సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాలంటీర్లు దేవిచౌక్ లోని సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ ఎదురుగా నున్న పశువుల వైద్యశాలలో ఆదిత్య వాలంటీర్లు ,ప్లాస్టిక్ కవర్లు ఏరి,వ్యర్థ పదార్థాలను తొలగించి, ప్రాంగణాన్నంత శుభ్రపరచి,ఎఫ్, ఎస్ ,ఎస్ వారు ఏర్పాటు చేసిన 12 అడుగుల 20 మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సౌత్ జోన్ డిఎస్పి ఎం .అంబికాప్రసాద్ మాట్లాడుతూ ఇంత అత్యధిక సంఖ్యలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆదిత్య కళాశాల నుండి పాల్గొనడం తనకు సంతోషంగా ఉందని, బాల్యం నుండే విద్యార్థిని విద్యార్థులకు కష్టం సుఖం తెలిసేలాగా పెంచాలని, ముందు సైకిల్ మీద ప్రయాణిస్తే సైకిల్ మీద నుండి పడినప్పుడు దెబ్బలు అనుభవంతో బండి కొనిచ్చిన జాగ్రత్తగా నడిపే శక్తి వస్తుందని, యువతను సాంస్కృతిక , ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లోనే గాక, ఇస్కాన్ రోటరీ వంటి అంతర్జాతీయ సంస్థలు పెట్టిన పోటీలలో సైతం అత్యధిక బహుమతులు ఆదిత్య సంస్థల కైవసం చేసుకోవడం అని తెలియజేశారు. అన్నిరంగాలలో ముందున్న ఆదిత్య విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఆదిత్య డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ తాను బాల్య నుండి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ గా ఉన్నానని 20 ఏళ్లు సి.జి.టి.ఎం. కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి,(రిమోట్ ఏరియాలలో) అభివృద్ధి చెందిన ఊళ్ళని దత్తత తీసుకుని తమ వాలంటీర్ల తో క్యాంపులు నిర్వహించి సేవ చేయించానని, తనకు ఎన్.ఎస్.ఎస్. అంటే ప్రాణమని ఇప్పుడు ఆ సంప్రదాయాన్ని తన శిష్యుడు డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరరావు చైనా వరకు వెళ్లారని ఇందిరాగాంధీ పురస్కారం కూడా పొందారని,ఎన్ఎస్ఎస్ ను అత్యున్నత శిఖరాలకు తీసుకువెళ్లారని, ఆయన ఆధ్వర్యంలో డాక్టర్ బి హెచ్. వి .రమాదేవి , కె.మహేశ్వరి చేస్తున్నారని తెలియజేశారు. ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం చేస్తున్న ఆదిత్య ఎన్ఎస్ఎస్ టీమును ప్రిన్సిపాల్ సి. హెచ్ ఫణికుమార్ ఎస్ .కె. ఎన్ రెహమాన్లు అభినందించారు.

దశాబ్దాల సమస్యకు పరిష్కారం

సొంత నిధులతో అంబులెన్స్ ఎర్పాటు చేసిన ఎంఎల్ఏ

రంపచోడవరం, విశ్వంవాయిస్ న్యూస్ ప్రతినిధి : వైద్యం కోసం కాకినాడ , రాజమండ్రి లాంటి నగరాలకు రిఫరల్ మీద వెళుతున్న గిరిజనులు ఒక్కోసారి తీవ్ర అనారోగ్యం తో మృతి చెందుతుంటారు. తిరిగి మృత దేహాన్ని స్వగ్రామం తీసుకు రావడానికి అంబులెన్స్ సౌకర్యం లేక పోవడం తో ఎంతో వ్యయ ప్రయాసలు పడి ఎవరో ఒకరి సహాయం తో కొందరు ఇంటికి చెరగలుగుతున్నారు.... మరి కొందరు సమాచారం ఎవరికి చెప్పాలో అర్థం కాక సహాయం అందక చేతిలో చిల్లి గవ్వ లేక రెండు మూడు రోజులు అక్కడే ఉన్న సందర్భాలు మనం చూశాం.... గతం లో పాలకులు తాత్కాలిక ఉపశమనం కలిగించే ప్రయత్నం చేసారు తప్ప శాశ్వత పరిష్కారం చూపలేక పోయారు. గిరిజనుల సేవలో నే తరిస్తున్నమని చెప్పుకు తిరిగే ఐటిడిఎ అధికారులు సైతం దశాబ్దాలు గా ఈ సమస్యకు ఒక పరిష్కారం చూపలేక పోయారు.

స్పందించిన మానవత్వం : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని దారగూడెం గ్రామానికి చెందిన నేరం పద్మ (45) సోమవారం కాకినాడ జనరల్ ఆసుపత్రిలో మృతి చెందింది. కాకినాడ నుంచి గిరిజన ప్రాంతానికి మృతదేహాన్ని తరలించేందుకు అందుబాటులో అంబులెన్స్ లేకపోవడంతో మృతిరాలు కుటుంబ సభ్యులు, నియోజకవర్గ ఎమ్మెల్యే దంపతులను ఫోన్ లో ఆశ్రయించారు. వెను వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ వారి సొంత డబ్బులతో ప్రవేట్ అంబులెన్స్ ఏర్పాటు చేసి మృత దేహం గ్రామానికి చేరేలా చర్యలు చేపట్టారు. అంతే కాదు ఈ సమస్య కు ఒక మంచి పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం శిరీషాదేవి తన నియోజకవర్గంలో ఎవరూ అంబులెన్స్ అందు బాటు లేక ఇబ్బంది పడకూడదని, ఇందుకోసం తన సొంత ఖర్చు లతో ఓ అంబులెన్స్ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ వాహనాన్ని ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ప్రారంభించనున్నామని ఆమె మీడియా కి చెప్పారు. కాకినాడ, రాజమ హేంద్రవరం జనరల్ ఆసుప త్రుల్లో మృతి చెందిన వారిని స్వగ్రామాలకు తరలించ డంతో పాటు అనారోగ్యానికి గురైన వారికి ఉచితంగా సేవలు అందిం చను న్నామని ఎమ్మెల్యే శిరీష దేవి, ఆమె భర్త విజయ భాస్కర్ తెలియజేశారు.

AMBULANCE
ఉచితసేవ
AP39 MS 4449

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com